తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | శుక్రవారం-13- జూన్ - 2025 | సంపుటి : 3 | సంచిక : 17 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in








# అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం

# 241 మంది దుర్మరణం

- అహ్మదాబాద్ టేకాఫ్ తర్వాత 39 సెకన్లకే విమాన ప్రమాదం
- మెడికల్ కాలేజీ క్యాంటీన్‌పై పడిన విమానం
- 241 మంది దుర్మరణం – ఒకే జీవితుడు
- గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ మృతి
- హాస్టల్, పరిసర భవనాలు మంటల్లో కాలిబూడిద
- 60 మందికి పైగా వైద్య విద్యార్థులకు గాయాలు
- వైద్యుని కుటుంబం సహా పలువురు మృతి
- డీజీసీఏ ప్రకటన: మే డే కాల్ తరువాత అస్తవ్యం
- ఇంజిన్ థ్రస్ట్ లోపమే ప్రమాదానికి కారణమా?
- విమానాశ్రయంలో కార్యకలాపాలు తాత్కాలికంగా నిలిపివేత
- ప్రధాని మోదీ, రాష్ట్రపతి సంతాపం
- శుక్రవారం ఘటనాస్థలికి మోదీ సందర్శన


**అహ్మదాబాద్**

మాటలకందని పెనువిషాదం. భారత విమానయాన చరిత్రలోనే అత్యంత దారుణమైన ఘటన. గురువారం గుజరాత్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. 230 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బందితో అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి మధ్యాహ్నం 1.39 గంటలకు లండన్ బయల్దేరిన ఎయిరిండియా బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ ఏఐ 171 విమానం టేకాఫైన 39 సెకన్లలోనే కుప్పకూలింది.

కేవలం 625 అడుగుల ఎత్తుకు వెళ్లగానే విమానంలో అనూహ్య సమస్య తలెత్తింది. దాంతో అది శరవేగంగా కిందికి దూసుకొచ్చింది. చూస్తుండగానే రన్‌వే సమీపంలో మేఘానీనగర్‌లోని బీజే మెడికల్ కాలేజీ, సిటీ సివిల్ హాస్పిటల్ సముదాయంపై పడి ఒక్కసారిగా పేలిపోయింది. ఒళ్లు గగుర్పొడిచే ఈ దారుణంలో విమాన ప్రయాణికుల్లో ఒక్కరు మినహా 241 మందీ దుర్మరణం పాలయ్యారు. మృతుల్లో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ కూడా ఉన్నారు.

230 మంది ప్రయాణికుల్లో 169 మంది భారతీయులు కాగా 53 మంది బ్రిటన్‌వాసులు, ఏడుగురు పోర్చుగల్‌వాసులు, ఒకరు కెనడా పౌరుడు. వీరితో పాటు ఇద్దరు పైలట్లు, 10 మంది సిబ్బంది ఉన్నారు. బ్రిటన్‌లో స్థిరపడ్డ రమేశ్ విశ్వాస్‌కుమార్ బుచర్వాడ (38) అనే ప్రయాణికుడు గాయాలతో బయటపడి ఆస్పత్రిలో కోలుకుంటున్నారు. విమానం తొలుత మెడికల్ కాలేజీ క్యాంటీన్‌పై పడి పేలిపోయింది.

ముక్కలై మంటల్లో కాలిపోతూనే పక్కనున్న బాయ్స్ హాస్టల్ భవనంపైకి దూసుకెళ్లింది. దాంతో రెండు భవనాలూ తీవ్రంగా ధ్వంసమయ్యాయి. వాటితో పాటు పరిసరాల్లోని పలు బహుళ అంతస్తుల భవనాలు కూడా మంటలంటుకుని కాలిపోయాయి.



మిగతా 2లో..



# హైదరాబాద్‌లో భారీ వర్షం.. పలు చోట్ల జలమయమైన రోడ్లు..!

- పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం
- రోడ్లపై నీరు చేరడంతో ట్రాఫిక్‌కు అంతరాయం
- వాతావరణ శాఖ ముందస్తు హెచ్చరిక – ఎల్లో అలర్ట్ జారీ
- రాష్ట్రవ్యాప్తంగా ఐదు రోజులు వర్షా ల ముప్పు
- తెలంగాణ 13 జిల్లాల్లో భారీ వర్ష సూచన
- శుక్రవారం మరిన్ని జిల్లాల్లో ఉరుములు, బలమైన గాలులతో వాన

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)**

హైదరాబాద్ నగరంలో భారీ వర్షం పడుతోంది. గురువారం సాయంత్రం నుంచి ఆకాశం మేఘావృతమై ఉండడంతో వాన పడడం ఖాయం అని చెప్పింది వాతావరణ శాఖ. పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

మిగతా 2లో..

# విపత్తులపై ముందస్తు చర్యలకే ప్రాధాన్యం

## మంత్రి పొంగులేటి సూచనలు

- నష్టం జరిగిన తరువాత కాకుండా ముందస్తు చర్యలపై దృష్టి
- గోదావరి, కృష్ణా పరీవాహక ప్రాంతాల్లో అప్రమత్తం కావాలని సూచన
- అధిక వర్షా ల అవకాశం నేపథ్యంలో ఉన్నతస్థాయి సమీక్ష
- హైదరాబాద్ తరహాలో జిల్లా స్థాయిలో ఏర్పాట్లు చేపట్టాలి
- విపత్తుల నిర్వహణకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు
- వారం రోజుల్లో కమిటీ నివేదికను సమర్పించనున్నది
- కలెక్టర్లు, శాఖల సమన్వయంతో అప్రమత్తంగా వ్యవహరించాలి

2లో..



# పిడుగుపాటుకు ఆరుగురు మృతి

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)**

మూడుచోట్ల పిడుగులు పడి ఆదిలాబాద్ జిల్లాలో ఆరుగురు మృతి చెందారు. మృతుల్లో ఐదుగురు మహిళలు, ఒక పురుషుడు ఉన్నారు. వీరంతా ఆదివాసీలే. గాదిగూడ మండలం పిప్పిరి గ్రామానికి చెందిన రైతు పెందూర్ మాధవరావు తన కుటుంబసభ్యులు, 14 మంది కూలీలతో కలిసి చేనులో గురువారం మొక్కజొన్న విత్తనాలు విత్తుతున్నారు. మధ్యాహ్న భోజన సమయం తర్వాత మళ్లీ అదేపనిలో నిమగ్నమయ్యారు. ఈ సమయంలోనే ఒక్కసారిగా వర్షం పడింది. దీంతో వారంతా సమీపంలోని ఓ పందిరి కిందకు చేరారు. అక్కడే ఓ టేకు చెట్టు ఉంది.

మిగతా 2లో..



# మెట్రో రెండో దశకు బ్రేక్!

- చార్మినార్, ఫలక్‌నుమా సమీపంలో మెట్రో పనులపై ప్రజాహిత వ్యాజ్యం
- వారసత్వ కట్టడాల పరిరక్షణపై అధ్యయనం లేకుండా ప్రాజెక్ట్ చేపట్టినట్లు ఆరోపణ
- పలు చారిత్రక కట్టడాలపై ప్రభావం ఉన్నట్లు పిటిషన్‌లో పేర్కొనడం
- స్వతంత్ర కమిటీతో సమగ్ర అధ్యయనం నిర్వహించాలని పిటిషనర్ విజ్ఞప్తి

2లో..

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : పొట్లపాక రాజేష్
తెలుగు దిన పత్రిక




# అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం
# 241 మంది దుర్మరణం

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాద సమయంలో క్యాంటీన్లో చాలామంది వైద్య విద్యార్థులు, రెసిడెంట్ డాక్టర్లు మధ్యాహ్న భోజనం చేస్తున్నారు. వారితో పాటు హాస్టల్‌వాసుల్లో కూడా పలువురు ప్రమాదంలో గాయపడ్డారు.

వారిలో కనీసం 25 మంది మరణించినట్టు చెబుతున్నారు! ఒక వైద్యుడు, నలుగురు ఎంబీబీఎస్ విద్యార్థులు, వైద్యుని భార్య మృతిని ఆస్పత్రి వర్గాలు ధ్రువీకరించాయి. “60 మందికి పైగా వైద్యులు, వైద్య విద్యార్థులు గాయపడ్డారు. వారిలో 19 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది” అని ఫెడరేషన్ ఆఫ్ ఆలిండియా మెడికల్ అసోసియేషన్ పేర్కొంది. వారందరినీ హుటాహుటిన ఆస్పత్రులకు తరలించారు. ఈ నేపథ్యంలో మృతుల సంఖ్య మరింత పెరిగేలా ఉంది. ఇద్దరు ఎంబీబీఎస్ మూడో సంవత్సరం విద్యార్థులు, ఒక వైద్యుని తాలూకు ముగ్గురు బంధువుల ఆచూకీ తెలియడం లేదని కాలేజీ డీన్ డాక్టర్ మీనాక్షీ పారిఖ్ వెల్లడించారు. విమాన శకలాలు, ధ్వంసమై కాలిపోయిన భవనాలు, కార్లు, చెట్లు తదితరాలతో ప్రమాదస్థలి భీతావహంగా మారింది. విమానాశ్రయ, అగ్నిమాపక, ఎన్డీఆర్ఎఫ్, బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, సైనిక, స్థానిక సిబ్బంది హుటాహుటిన రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు.

ప్రమాద ధాటికి దాదాపుగా విమానంలోని వారంతా కాలిపోయి తీవ్రగాయాల పాలయ్యారు. వారిని బయటికి తీసి ఆ ప్రాంగణంలోనే ఉన్న సిటీ సివిల్ ఆస్పత్రికి తరలించారు. ఈ దారుణంపై భారత్‌తో పాటు ప్రపంచ దేశాలన్నీ దిగ్భ్రాంతికి లోనయ్యాయి. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీతో పాటు బ్రిటన్ రాజు చార్లెస్-3, ప్రధాని యిర్ స్టార్మర్, పలువురు దేశాధినేతలు, రాజకీయ తదితర రంగాల ప్రముఖులు సంతాపం వెలిబుచ్చారు. జరిగింది మాటలకందని దారుణమని మోదీ అన్నారు. శుక్రవారం ఆయన ఘటనాస్థలిని సందర్శించనున్నారు.

హాస్టల్‌లోకి చొచ్చుకెళ్లిన విమానం

పైలట్ ‘మే డే’ అలర్ట్


విమానం మధ్యాహ్నం 1.39కి టేకాఫ్ అయింది. 600 అడుగుల పై చిలుకు ఎత్తుకు వెళ్లిందో లేదో సమస్య తలెత్తింది. దాంతో మరింత పైకి వెళ్లాల్సిన విమానం కాస్తా కిందకు రాసాగింది. అప్పటికింకా కనీసం లాండింగ్ గేర్ కూడా పూర్తిస్థాయిలో మూసుకోలేదు! దాంతో తీవ్ర ప్రమాదాన్ని సూచిస్తూ పైలట్ వెంటనే ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌కు ‘మే డే’ కాల్ చేశారు. “ఏటీసీ తక్షణం స్పందించి తిరిగి కాల్ చేసినా అప్పటికే పరిస్థితి చేయి దాటిపోయింది.

పైలట్ నుంచి ఎలాంటి స్పందనా రాలేదు” అని డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) ఒక ప్రకటనలో పేర్కొంది. చుట్టుపక్కల వాళ్లంతా చూస్తుండగానే క్షణాల్లో ఘోరం జరిగిపోయింది. ప్రమాదం తాలూకు వీడియో ప్రపంచవ్యాప్తంగా వైరలైంది. విమానం తాలూకు జంట ఇంజన్లలో టేకాఫ్‌కు అవసరమైన పూర్తిస్థాయి థ్రస్ట్ లోపించడమే ప్రమాదానికి కారణమని వైమానిక నిపుణులు భావిస్తున్నారు.

లేదంటే ఇంజన్లను పక్షులు ఢీకొట్టి ఉండొచ్చని కూడా చెబుతున్నారు. ప్రమాదం నేపథ్యంలో అహ్మదాబాద్ విమానాశ్రయంలో కార్యకలాపాలు సాయంత్రం దాకా నిలిచిపోయాయి. “విమానం చాలా తక్కువ ఎత్తులో ఎగురుతూ మెడికల్ కాలేజీలో డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది నివాస క్వార్టర్లపై కూలిపోయింది. వాటికి మంటలు అంటుకుని లోపలున్న చాలామంది గాయపడ్డారు” అని హరేశ్ షా అనే ప్రత్యక్ష సాక్షి చెప్పుకొచ్చాడు.









# హైదరాబాద్‌లో భారీ వర్షం.. పలు చోట్ల జలమయమైన రోడ్లు..!

(మొదటి పేజీ తరువాయి)




ఆ సంస్థ చెప్పినట్టే గురువారం రాత్రి 10 గంటల తర్వాత నగరంలో ఉరుములతో, మెరుపులతో కూడిన వాన మొదలైంది. పంజాగుట్ట, సికింద్రాబాద్, బోరబండ, తిరుమలగిరి, బోయిన్‌పల్లి, నారాయణగూడ, చంపాపేట, చాదర్‌ఘాట్‌లో జోరుగా వాన కురుస్తోంది. వాన నీరు రోడ్లపై చేరడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. పలు చోట్ల ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రాగల ఐదురోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. గురువారం జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని చెప్పింది. శుక్రవారం భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 4050 కిలోమీటర్ల వేగంతో భారీ వర్షాలు కురుస్తాయని చెప్పింది.

# విపత్తులపై ముందస్తు చర్యలకే ప్రాధాన్యం

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



భారీ వర్షాలతో తీవ్ర నష్టం జరిగిన తరువాత స్పందించడం కంటే.. నష్టం జరగకముందే నివారణ చర్యలపై ఎక్కువ దృష్టి పెట్టాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గోదావరి, కృష్ణా పరీవాహక ప్రాంతాల్లో ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ ఏడాది రాష్ట్రంలో సాధారణం కంటే అధిక వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ (ఐఎండీ) చెపుతున్న నేపథ్యంలో మంత్రి పొంగులేటి గురువారం సచివాలయంలో ప్రకృతి విప త్తుల నిర్వహణ ఉన్నతాధికారులు, రెవెన్యూ అధి కారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ హైదరాబాద్ తరహాలోనే జిల్లాల్లో వరదల ముప్పును ఎదుర్కొనేందుకు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. విపత్తుల నిర్వహణ విభాగం బలోపేతానికి హైడ్రా కమిషనర్, అగ్నిమాపక డీజీ, విపత్తుల నిర్వహణ కమిషనర్, కమాండ్ కంట్రోల్ సెంటర్ డైరెక్టర్, నీటిపారుదల, ఆర్అండ్‌బీ, ఆరోగ్య శాఖల కమిషనర్‌లతో ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేశామని, ఈ కమిటీ వారం రోజుల్లో నివేదిక ఇస్తుందని వివరించారు. తర్వాత కమిటీ నివేదిక ప్రకారం చర్యలు చేపడ్తామని తెలిపారు.

వర్షాకాలం ముందుస్తుగానే వచ్చిందని, దీనిని దృష్టిలో పెట్టుకుని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని, అన్ని విభాగాల అధికారులతో సమన్వయం చేసుకుని వైపరీత్యాల ప్రభావాన్ని వీలైనంత వరకు తగ్గించాలని మంత్రి ఆదేశించారు. గోదావరి, కృష్ణా నదుల పరీవాహక ప్రాంతాల్లో జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో వచ్చే భారీ వర్షాల వల్ల ఊహించని వరదలు వస్తున్నాయని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటి నుంచే పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా పరీవాహక ప్రాంతాల్లోని నివాసితులను గుర్తించి వారిని అక్కడి నుంచి శాశ్వతంగా తరలించి, వారికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

# పిడుగుపాటుకు ఆరుగురు మృతి

(మొదటి పేజీ తరువాయి)

మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ఒక్కసారిగా చెట్టుపై పిడుగు పడింది. దీంతో దానికి దగ్గరలోనే ఉన్న పెందూర్ మాధవరావు(45), ఆయన కూతురు పెందూర్ సుజాత(16), సిడం రంభబాయి(40), మంగం భీమ్‌బాయి (45) అక్కడికక్కడే మృతిచెందారు. మాధవరావు భార్య, ఇద్దరు కుమారులు, బంధువులు 10 మంది గాయపడ్డారు. వీరిని సమీపంలోని పీహెచ్‌సీలకు, మరికొందరిని మెరుగైన చికిత్స కోసం ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు.

బేల మండల పరిధిలోని సాంగిడి గ్రామంలో పత్తి విత్తనాలు వేస్తుండగా పిడుగు పడి గెడం నందిని(30), సోన్‌కాస్ గ్రామంలో పొలం పనులు చేస్తుండగా కోవ సునీత(40) అక్కడికక్కడే మృతిచెందారు.

ఉట్నూర్ మండలం కుమ్మరితండాకు చెందిన ధర్మరాజు, కృష్ణబాయి, నిర్మల చేను పనులకు వెళ్లారు. మధ్యాహ్నం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. చేను సమీపంలోని చెట్టుపై పిడుగు పడడంతో ముగ్గురూ గాయపడ్డారు. వీరిని ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు.









# మెట్రో రెండో దశకు బ్రేక్!

(మొదటి పేజీ తరువాయి)

వారసత్వ కట్టడాల పరిరక్షణ కోసం ఎలాంటి అధ్యయనం చేయకుండానే చార్మినార్, ఫలక్‌నుమాల వద్ద హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్ట్ రెండో దశ పనులు చేపడుతున్నారని ఆరోపిస్తూ యాక్ట్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్ (ఏపీడబ్ల్యూఎస్) ప్రజాహిత వ్యాజ్యం దాఖలు చేసింది. దీనిపై తాతాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్‌పాల్, జస్టిస్ యారా రేణుకతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. మెట్రో రెండో దశ పనుల కారణంగా వారసత్వ కట్టడాలు రెండింటికీ రక్షణ కొరవడుతుందని, ఇతర వారసత్వ కట్టడాలపై కూడా ప్రతికూల ప్రభావం ఉంటుందని చెప్పారు.

ప్రతిపాదిత మెట్రో రైలు మార్గంలో పురానీ హవేలి, అఘాఖాన్ ఏ బెహ్రా, దారుల్‌షిఫా మస్జిద్, మొఘల్‌పురా టూంబ్ వంటి వారసత్వ కట్టడాలు ఉన్నాయని తెలిపారు. మెట్రో మార్గం వల్ల ఈ వారసత్వ కట్టడాలపై ప్రతికూల ప్రభావం ఉంటుందని చెప్తున్నప్పటికీ ప్రభుత్వం అధ్యయనం చేయించకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకుందని ఆరోపించారు. దీనిపై హెరిటేజ్ పరిరక్షణ, పట్టణ ప్రణాళిక, పర్యావరణం, కమ్యూనిటీ నిపుణులతో కూడిన స్వతంత్ర కమిటీతో అధ్యయనం చేయించాలని కోరారు.

అప్పటివరకు చారిత్రక కట్టడాల సమీపంలో మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మాణ పనుల నిలిపివేతకు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం తరపున అదనపు అడ్వకేట్ జనరల్ స్పందిస్తూ, కౌంటర్ దాఖలు చేసేందుకు మూడు వారాల సమయం కావాలని కోరారు. ఇందుకు అనుమతిచ్చిన ధర్మాసనం, తదుపరి ఉత్తర్వులను జారీచేసే వరకు మెట్రో రైలు నిర్మాణ పనులు చేపట్టరాదని పేర్కొంటూ విచారణను 3 వారాలకు వాయిదా వేసింది.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక





## వెంగళరావు ఆశయ సాధనకు కృషి చేయాలి:ఎమ్మెల్యే మట్టా!

**సత్తుపల్లి,తెలంగాణ ముచ్చట్లు:**

సత్తుపల్లి ప్రాంత అభివృద్ధి ప్రదాత మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు అని, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ గురువారం అన్నారు. జలగం 26 వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని జలగం పార్క్ లో వెంగళరావు విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఆశయ సాధన కోసం కాంగ్రెస్ కార్యకర్తలు పని చేయాలని రాగమయి సూచించారు. ఈ కార్యక్రంలో గాదె చెన్నారావు,దోమ ఆనంద్,ఉడ తనేని అప్పారావు,కమాల్ పాషా,కృష్ణయ్య,మలిరెడ్డి పూర్ణ చంద్రా రెడ్డి,బొమ్మనబోయిన వెంకటేశ్వరరావు, చావా మధు తదితరులు పాల్గొన్నారు.

## నా భూమిలో నన్ను దున్నుకొనివ్వడం లేదు

- తనకు ప్రాణహాని ఉందని సుభద్రా రెడ్డి ఆరోపణ..
- భూ బాధితురాలు ఆవేదన...

**మెదక్ బ్యూరో తెలంగాణ ముచ్చట్లు:**



తాతల వారసత్వం నుంచి వచ్చిన భూమిని సైతం దున్నుకోనీయకుండా అడ్డు తగులుతూ కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ సుభద్రా రెడ్డి ఆవేదనను వ్యక్తం చేశారు. గురువారం ఈసందర్భంగా టేక్మాల్ ప్రెస్ క్లబ్లో సుభద్రా రెడ్డి మాట్లాడుతూ.. మెదక్ జిల్లా టేక్మాల్ మండలం కుసంగి గ్రామంలో తన భూమి 238,240, 552/ఆ,554,557,571 సర్వే నెంబరు గల భూమి సుభద్రారెడ్డి కి చెందిన 35 ఎకరాల భూమి ఉందిని ఆమె తెలిపారు. ఈ భూమి తన తాత1 అయినా సంగమేశ్వర్ రెడ్డి కొడుకు కొండారెడ్డి, కూతురు సుభద్రారెడ్డి కి వ్రాయించి ఇచ్చిన భూమి ఇచ్చినట్లు రికార్డులను ఆమె చూపారు. ఇందుకు సంబంధించిన రికార్డులను సైతం చూపించారు. తన సోదరుడు రామకృష్ణారెడ్డి కి కొందరు రాజకీయ నాయకుల ప్రమేయంతో భూకబ్జా కు పాల్పడుతూ తనను భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు ఆమె ఆవేదన వ్యక్తంచేశారు. ఈ విషయాన్ని గతంలో ఉన్న జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి కి వినతి పత్రం ద్వారా వివరించినట్లు ఆమె చెప్పారు. అప్పట్లో మౌనంగా ఉన్న రామకృష్ణ రెడ్డి,తిరిగి ఆ భూమిని దున్నేందుకు వచ్చిన వారిని బెదిరించి భయభ్రాంతులకు గురి చేస్తూ సాగు చేయనీయకుండా అడ్డు తగులుతున్నారని ఆమె చెప్పారు. ఈ విషయంలో స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ వారికి వత్తాసు పలుకుతున్నారని ఆమె ఆరోపించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ స్పందించి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.



## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- మెదక్ నియోజకవర్గం అభివృద్ధి అగ్రగామిగా
- నిలిపేందుకు విశేష కృషి.
- మెదక్ ఎమెల్యే మైనంపల్లి రోహిత్ రావు..

**మెదక్ బ్యూరో తెలంగాణ ముచ్చట్లు,**

శంకరంపేట మండల కేంద్రంలో గురువారం రాదేసేమ్ ఫంక్షన్ హాల్ నందు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు 420 మంజూరి పత్రాలను ఎమ్మెల్యే రోహిత్ రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ గత పాలకులు పదేళ్ల కాలంలో కనీసం ఒక ఇల్లు కూడా ఇవ్వలేదని ఈరోజు మన మెదక్ నియోజకవర్గ వ్యాప్తంగా ఏ మండలానికి వెళ్లి ఏ గ్రామం పోయినా చూసిన గతంలో ఇందిరమ్మ రాజ్యంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లు దర్శనమిస్తాయని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాతే మెదక్ నియోజకవర్గంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైనవని అన్నారు. ఎన్నికల ముందు ఎన్నికల తర్వాత ఒకలాగా చేసే పద్ధతి మా ప్రభుత్వానికి కాదని ,మీ ఇంట్లో ఒక కుటుంబ సభ్యుని లాగా ప్రజా సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తున్నామన్నారు చెప్పిన విధంగానే అభివృద్ధి సంక్షేమ సేవా కార్యక్రమాలు చేపట్టి మెదక్ నియోజకవర్గాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. విద్యా ,వైద్యం ప్రదాన అజెండాగా చేసుకునే పిల్లలకు నాణ్యమైన గుణాత్మక విద్య అందించాలని రామాయంపేట మెయిన్ రోడ్ లో 25 ఎకరాలలో 200 కోట్ల రూపాయలు వ్యయంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మించుకునే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు, ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ మాణిక్యం,ఇతర ప్రజాప్రతినిధులు ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనపై ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి దిగ్భ్రాంతి

- బాధిత కుటుంబ సభ్యులకు కేంద్ర ప్రభుత్వం అండగా నిలవాలని సూచన

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

గుజరాత్ లోని అహ్మదాబాద్ నుంచి లండన్ బయలుదేరిన విమాన ప్రమాద ఘటన గురువారం చోటుచేసుకోగా.. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రయాణికులు అంతా క్షేమంగా ఉండాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని.. బాధిత కుటుంబ సభ్యులకు అండగా నిలవాలని సూచించారు. కేంద్ర పౌర విమానయానం శాఖ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా.. తగిన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కోరారు.

# విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యం

- విద్య పైనే ప్రత్యేక దృష్టి,పేద విద్యార్థులకు విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**హసన్ పర్తి,తెలంగాణ ముచ్చట్లు.**



విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని ఎవరైనా ఏదైనా సాధించాలనుకుంటే అది చదువుతోన మాత్రమే సాధ్యమవుతుందని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. గురువారం నుండి ప్రభుత్వ పాఠశాలలు పున ప్రారంభం సందర్భంగా హసన్ పర్తి మండల పరిధిలోని జయగిరి యంపిపిఎస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,ఏకరూప దుస్తులు,నోట్ పుస్తకాలను ఎమ్మెల్యే నాగరాజు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు.

అనంతరం పాఠశాల మౌలిక సదుపాయాల కోసం ప్రహరీ గోడ మరుగుదొడ్ల ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గారికి వినతి పత్రం అందించారు.అదేవిధంగా ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విధంగా కృషి చేసిన ఉపాధ్యాయునికి,సహకరించిన తల్లిదండ్రులను ఎమ్మెల్యే నాగరాజు శాలువాతో సన్మానించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్య పైన ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. పాఠశాల తరగతి గదులు తెరుచుకోకముందే చదువుకునే పాఠ్యపుస్తకాలు,నోట్ పుస్తకాలు విద్యార్థినీ విద్యార్థులకు దుస్తులను పాఠశాలకు చేర్చిందని ఇది విద్యపై కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి పెట్టిన ప్రత్యేక దృష్టికి నిదర్శనమన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో పేద విద్యార్థులకు భవిష్యత్తు తరాలకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా అందరి సహాయ సహకారాలతో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.విద్యార్థులు తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల వైపు పోవద్దని అప్పులు చేసి ఇబ్బందులు పడకూడదని ప్రభుత్వ పాఠశాలల్లోనే అర్హత కలిగిన ఉపాధ్యాయులతో బోధన,నాణ్యమైన భోజనం విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతులను తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తుంది కాబట్టి విద్యార్థులు తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల వైపు పోవద్దని రానున్న కాలంలో ప్రభుత్వ పాఠశాలల్లోనే పోటీతత్వం ఉంటుందని ప్రభుత్వ పాఠశాలల వైపు విద్యార్థులు రావాలని సూచించారు. వర్ధన్నపేట నియోజకవర్గానికి 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తల్లిదండ్రులు పిల్లలను చెడు మార్గంలో గంజాయి దూరంగా ఉండేలా తల్లిదండ్రులు పిల్లలపై పర్యవేక్షణ ఉండాలని వారి విద్యా విధానాన్ని గమనిస్తూ ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేసి పాఠశాలలో ప్రహరీ గోడ మరుగుదొడ్లు, వసతులు కల్పించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మార్కెట్ ఎఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రైతు రాజు, పల్లె దయాకర్, రాజీవ్ గాంధీ, మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, జిల్లా ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి గొర్రె కిరణ్ కుమార్,గ్రామ అధ్యక్షుడు దయాకర్, ఎంఈఓ రాజిరెడ్డి, ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, గ్రామ స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే

- వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**





నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని వనపర్తి మేఘా రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో వివిధ గ్రామాల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు 396 ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడమే నా లక్ష్యం.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామమే లేదని, మొదటి నుంచి నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేర్చింది కేవలం కాంగ్రెస్ సర్కారేనని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో సంవత్సరానికి 5 ఇండ్లు కట్టుకుంటూ పోయిన ఇప్పటివరకు నిరుపేదలకు సొంత గూడు ఏర్పడి ఉండేదని, గూడు లేని నిరుపేదలు సొంత ఇంటి కల నెరవేర్చుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటుంటే పట్టింపు లేకుండా ప్రవర్తించారని ఆయన విమర్శించారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామంలోని అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి పట్టాల పంపిణీ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.వనపర్తి నియోజకవర్గ పరిధిలోని 8 మండలాలు, రెండు మున్సిపాలిటీలకు 173 కోట్ల రూపాయల విలువ గల 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించి నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్చమని ఆయన అన్నారు.ఎన్నికల సమయంలో నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించి నిర్మాణాలు చేపడతామని ఇచ్చిన హామీని నేడు నెరవేర్చుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందని ఆయన అన్నారు.ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ఇసుక ఉచితంగా పంపిణీ చేస్తామని, అదేవిధంగా స్టీలు సిమెంట్ సైతం తక్కువ ధరలకే అందించేలా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే అన్నారు.ప్రభుత్వ పథకాలలో ఎవరైనా పైరవీ కారులు , అధికారులు, ప్రజా ప్రతినిధులు, పైసలు వసూలు చేసినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే లబ్ధిదారులకు సూచించారు.రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసే ప్రతి ఒక్కరిని మీరు గెలిపించి నాకు సహకరించాలన్నారు.ఇతర పార్టీలను గెలిపిస్తే అభివృద్ధికి ఆటంకాలుగా మారుతారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అధికారులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా పీడిత వర్గాలను ఏకం చేద్దాం

- అసమానతలు లేని నూతన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు నడుద్దాం
- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము చిన్న కేశవులు

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**




దేశవ్యాప్తంగా పీడిత వర్గాలను ఏకం చేసి అసమానతలు లేని నూతన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగాలని వనపర్తి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు అన్నారు.జులై 7న మాదిగల ఆత్మగౌరవ ప్రతీకైన ఎమ్మార్పీఎస్ జెండా ప్రతి గ్రామంలో ఎగరాలి అని పిలుపునిచ్చారు.విద్యా , ఉద్యోగాల్లో వర్గీకరణ ఫలాలు అందుకునే విధంగా మాదిగ విద్యార్థులు నైపుణ్యం పెంచుకోవాలి.సామాజిక ఉద్యమాల సారధి, ప్రజా ఉద్యమాల వారధి ఉద్యమాల ద్వారా పాలకుల మెడలు వంచి ప్రజలకు అనేక సంక్షేమ పథకాల అందించిన సమర్థవంతమైన ప్రజా ఉద్యమ నాయకుడు మందకృష్ణ మాదిగ సారథ్యంలో అణగారిన వర్గాలు ఐక్యమై హక్కులతో పాటు అధికారం కోసం అడుగులు వేయాలని ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ మాదిగ అన్నారు.పెద్దమందడి మండలంలోని మోజర్ల గ్రామంలో కమ్యూనిటీ హాల్ దగ్గర ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశాన్ని మాజీ సర్పంచ్ గట్టు మన్నెం మాదిగ అధ్యక్షతన నిర్వహించగా, ముఖ్య అతిథులుగా కొమ్ము చెన్నకేశవులు మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు హాజరై మాట్లాడుతూ... అంబేద్కర్ ఉన్నప్పటి నుండి నేటి వరకు మిగిలి ఉన్న సమస్యల పరిష్కారం కోసం పీడిత వర్గాలను ఏకం చేసి దేశవ్యాప్త ఉద్యమాన్ని ఎమ్మార్పీఎస్ నిర్మిస్తుందని అన్నారు. ఎమ్మార్పీఎస్ మాదిగల కోసమే ఏర్పాటు చేసిన, మాదిగల వరకే పరిమితం కాలేదని ఈ సమాజంలో పీడింపబడుతున్న ప్రతి వర్గం పక్షాన నిలబడి తన పోరాటాలను నిర్వహించిందని, పాలకుల మెడలు వంచి అనేక సంక్షేమ పథకాలను ఫలితాల రూపంలో సమాజానికి అందించిందని అన్నారు. ఆరోగ్య శ్రీ అయిన, వికలాంగుల పెన్షనైన వృద్ధులు వితంతువుల పెన్షనైన ఆకలి కేకల పోరాటంతో రేషన్ కోట బియ్యం పెంపైన ఫాస్ట్ ట్రాక్కోర్టులైన ఇలా ప్రతి వర్గం పక్షాన నిలబడి సమాజం పట్ల తన బాధ్యతను నిర్వర్తించిందని గుర్తు చేశారు.

ఈ దేశంలో 100% సక్సెస్ రేట్ ఉన్న ఏకైక నాయకుడు మందకృష్ణ మాదిగ గారేనని, కృష్ణ మాదిగ సారథ్యంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మూడు దశాబ్దాలుగా అలుపెరుగని పోరాటాలు చేసి మాదిగల ఉపకులాల చిరకాల ఆకాంక్షైన ఎస్సీ వర్గీకరణను సాకారం చేసుకున్నామని, విద్యా , ఉద్యోగాల్లో వర్గీకరణ ఫలాలు అందుకునే విధంగా మాదిగ విద్యార్థులు నైపుణ్యం పెంచుకోవాలని కోరారు.

జులై 7న మాదిగల ఆత్మగౌరవ ప్రతీకైనా ఎమ్మార్పీఎస్ జెండాను ప్రతి గ్రామంలో ఎగరవేయాలని అందుకోసం ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ విభాగాలను పునర్నిర్మాణం చేసుకొని మాదిగలను శక్తివంతంగా తయారు చేయాలని అన్నారు, ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఉద్యమానికి తోడ్పాటు అందించిన అన్ని వర్గాల పెద్దల్ని పిలిచి సన్మానించి కృతజ్ఞత చాటాలని ఎమ్మార్పీఎస్ శ్రేణులకు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ గట్టు మన్నెం, గట్టు మన్నెం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంట్లో నుంచి వెళ్లిన బాలికను తల్లిదండ్రులకు అప్పగించిన ఎస్సై

**దేవరుప్పుల,తెలంగాణ ముచ్చట్లు :**

ఈ నెల 6న శుక్రవారం ఉదయం 3 గంటల సమయంలో చెప్పకుండా ఇంటి నుంచి బయటకు వెళ్లిన కడవెండి గ్రామానికి చెందిన శృతి అనే బాలికపై ఆమె తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో శృతి గురువారం దేవరుప్పుల పోలీస్ స్టేషన్‌కు వచ్చి హాజరయ్యింది. తనను మానసిక ఒత్తిడి తట్టుకోలేక ఇంటి నుంచి ఎవరికి తెలియకుండా వెళ్లిన విషయాన్ని పోలీసులు ఎదుట వెల్లడించింది. ఈ కాలంలో తను తనకు పరిచయమైన స్నేహితురాలితో ఉన్నట్టు పేర్కొంది. తల్లిదండ్రులు తనపై కేసు నమోదు చేసిన విషయాన్ని తెలుసుకొని స్వచ్ఛందంగా స్టేషన్‌కు వచ్చినట్టు తెలిపింది. ఈ మేరకు శృతిని తల్లిదండ్రులకు అప్పగించినట్టు దేవరుప్పుల ఎస్ఐ సృజన్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మహ్మద్ మసూద్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యకు కృషి

- ఎంపీ కడియం కావ్య

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు. పోచంపల్లి, న్యూ శాయంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల పునఃప్రారంభ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్, పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలను అందజేశారు.





ఈ సందర్భంగా ఎంపి కావ్య మాట్లాడుతూ, విద్యార్థులంతా చదువులో రాణించి భవిష్యత్‌లో మంచి స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టిందని, స్కూళ్ల ప్రారంభ రోజే విద్యార్థులకు అవసరమైన వనరులందించడం ఆ దిశగా తీసుకున్న ముందడుగేనన్నారు.
పూర్వంలో కడియం ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు నోట్‌బుక్స్, యూనిఫాంలు అందించిన అనుభవాన్ని గుర్తుచేసుకుంటూ, ఇప్పుడు ఎంపీగా మళ్లీ పుస్తకాలు అందజేయడం సంతృప్తిని కలిగించిందన్నారు.
ఇటీవల నియోజకవర్గంలోని డీఈవోలతో సమావేశమై ప్రభుత్వ పాఠశాలల సమస్యలపై చర్చించినట్లు ఆమె తెలిపారు.
ప్రైవేటు పాఠశాలలకు దీటుగా డిజిటల్ తరగతులతో కూడిన నాణ్యమైన బోధనను ప్రభుత్వ పాఠశాలల్లో అందించేలా చర్యలు తీసుకుంటున్నామని, అందులో సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, డీఈవో వాసంతి, పాఠశాల ఉపాధ్యాయులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి హయంలో పాలేరు అన్నివిధాలా అభివృద్ధి...!

- తిరుమలాయపాలెం మండల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో దయాకర్ రెడ్డి
- 137మందికి సుమారు రూ.45 లక్షలు విలువ చేసే చెక్కుల పంపిణీ

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హయంలో పాలేరు అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో తిరుమలాయపాలెం మండల లబ్ధిదారుల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ గురువారం జరిగింది. 137 మందికి సుమారు రూ. 45లక్షలు విలువ చేసే చెక్కులను అందించారు. ఈ సందర్భంగా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఉద్దేశించి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.... అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రజల దరిచేర్చిందని పేర్కొన్నారు. అలాగే మంత్రి పొంగులేటి కూడా పాలేరు నియోజకవర్గ ప్రజలకు కావాల్సిన అన్ని సౌకర్యాలను సమకూరుస్తున్నారన్నారు. విద్య, వైద్యం, రోడ్లు, విద్యుత్, తాగునీరు, సాగునీరు ఇలా వేటికి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక సదుపాయాలను కల్పించడంలో ముందున్నారని తెలిపారు. తిరుమలాయపాలెం మండలానికి 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రితో పాటు ఐటీఐ కళాశాల కూడా మంజూరైందని పేర్కొన్నారు. త్వరలోనే వీటి నిర్మాణం పూర్తిఅయ్యి మండల ప్రజలకు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ బాబు, వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, బోడా మంగీలాల్, రామసహాయం అరవింద్ రెడ్డి, జడల నగేష్ గౌడ్, సుధాకర్ రెడ్డి, రాం రెడ్డి, తాటికొండ కిరణ్, లింగన్న, తవడబోయిన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# మధ్యాహ్న భోజన పథకం పై కలెక్టర్ సమీక్ష

- పకడ్బందీ అమలుకు జిల్లా కలెక్టర్ ఆదేశం

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

జిల్లాలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. జిల్లా కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన మినీ కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల అధికారులతో స్టీరింగ్, మానిటరింగ్ కమిటీ జిల్లా స్థాయి సమీక్షా సమావేశం జరిగింది.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మండల స్థాయిలో పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఈ పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలన్నారు.



జిల్లా విద్యాశాఖాధికారి డి. వాసంతి వివరించిన ప్రకారం, జిల్లాలోని 470 పాఠశాలల్లో సుమారు 24,360 మంది విద్యార్థులు ఈ పథకానికి లబ్ధిదారులుగా ఉన్నారు. ఇప్పటికే 324 పాఠశాలల్లో వంట గదులు అందుబాటులో ఉండగా, మిగిలిన 146 పాఠశాలలకు గదుల నిర్మాణం చేపట్టాల్సి ఉంది. వీటికి సంబంధించి ప్రతిపాదనలు త్వరగా పంపించాలని కలెక్టర్ డిఆర్డివో మేన శ్రీనును ఆదేశించారు. వంట సామగ్రి కోసం ఇప్పటికే ₹50 లక్షలు ఖర్చు చేసినట్లు సమాచారం. 97.37% విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించగా, నులిపురుగుల నివారణ మాత్రలు, ఐరన్ మాత్రలు కూడా అందజేసినట్లు వైద్య శాఖ అధికారులు తెలిపారు.
వంట కార్మికులకు కనీసం మూడు నెలలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్న కలెక్టర్, కిచెన్ గార్డెన్ల ఏర్పాటుకు ఉద్యాన శాఖను ఆదేశించారు. భోజన తయారీకి గ్యాస్ కనెక్షన్లు, సిలిండర్లు అందించాలన్న పౌర సరఫరాల శాఖ అధికారులకు సూచనలు ఇచ్చారు. మూడు నెలలకోసారి ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించాలని ఫుడ్ ఇన్స్పెక్టర్‌కు ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్డివో, వైద్య, విద్య, పౌరసరఫరా, ఉద్యాన శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పోలీసులు ఫిర్యాదు దారులతో స్నేహపూర్వకంగా ప్రవర్తించాలి

- విధుల్లో ప్రతిభ కనపర్చిన సిబ్బందిని సన్మానించిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

పోలీసులు ఫిర్యాదు దారులతో స్నేహపూర్వకంగా ప్రవర్తించాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు.పోలీసు విధుల్లో క్రమశిక్షణతో సమయపాలన పాటిస్తూ అప్పగించిన విధులు గర్వంగా నిబద్ధతతో కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందుతూ.. నీతి,నిజాయితీతో పనిచేసే వారికి పోలీసు శాఖలో ఎల్లప్పుడూ ప్రత్యేక గుర్తింపు ఉంటుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. గురువారం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ భవనలో గురువారం జిల్లాలో అన్ని పోలీస్టేషన్లో విధులు నిర్వర్తించే పోలీస్ సిబ్బందితో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మట్లాడుతూ... శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు సిబ్బంది పాత్ర కీలకమని జిల్లాలో పోలీసులు పోలీస్టేషన్లలో నిర్వహిస్తున్న విధులు సంతృప్తికరంగా ఉన్నాయని అన్నారు. పోలీసుశాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని, భాద్యతగా తమ విధులను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించాలని పోలీసు వృత్తి నిర్వహణలో నైపుణ్యాలను పెంచుకోవాలని అన్నారు.
పోలీస్ స్టేషన్కు వివిధ రకాలైన అభ్యర్థనలు, ఫిర్యాదులు, సమాచారం, సహాయం కోసం వచ్చే ప్రతి ఒక్కరితో మర్యాదపూర్వకంగా ఉండాలని వారి సమస్యను సావధానంగా విని పోలీస్ స్టేషన్లో న్యాయం జరుగుతుందని నమ్మకం, భరోసా, భద్రత కల్పించాలని తెలిపారు.మారుతున్న సమాజానికి అనుగుణంగా కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకొని, వివిధ వర్టికల్ విభాగాలలో మంచి ప్రతిభ కనబరచాలని, జిల్లా ఐటి సెల్ సేవలను వినియోగించుకొని, వర్తికల్ విభాగంలో వనపర్తి జిల్లాను ముందు వరుసలో నిలపడానికి కృషి చేయాలని ఎస్పీ సూచించారు.అనంతరం విధుల్లో మంచి ప్రతిమ కనబడుచిన పోల పోలీసుసిబ్బందిని ఎస్పీ శాలువా మెమోటాలతో సన్మానించారు .ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డీఎస్పీ, ఉమామహేశ్వరరావు, వనపర్తి సిఐ, కృష్ణయ్య, ఆత్మకూరు సిఐ, శివకుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్, అప్పలనాయుడు, డిసిఆర్బీ ఎస్సై, రవి ప్రకాష్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# గుజరాత్ ఘోర విమాన ప్రమాదంపై మాజీ ఎంపీ నామ తీవ్ర విచారం

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

గుజరాత్ రాష్ట్ర రాజధాని అహ్మదాబాద్ వద్ద గురువారం మధ్యాహ్నం లండన్ వెళ్తున్న విమానం ఘోర ప్రమాదానికి గురి కావడం పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. టేకాఫ్ సమయంలో విమానాశ్రయానికి సమీపాన ఉన్న మెడికల్ కాలేజీ భవనం పైన అది కూలడంతో పలువురు ప్రయాణీకులు, మెడికల్ విద్యార్థులు కూడా ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని నామ పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు నామ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని కేంద్రాన్ని, గుజరాత్ ప్రభుత్వాన్ని ఆయన కోరారు. మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యానివ్వాలని నామ భగవంతున్ని ప్రార్థించారు.

## విమాన ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎంపి కడియం కావ్య

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**



గుజరాత్‌లో జరిగిన విమాన ప్రమాదం పట్ల వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అహ్మదాబాద్‌లో ఓ బోయింగ్ విమానం మెడికల్ కళాశాల మెస్‌పై కూలిపోవడంతో 50కి పైగా వైద్యులు ప్రాణాలు కోల్పోయిన సంఘటనను ఆమె హృదయ విదారకంగా అభివర్ణించారు.
విమానంలో ప్రయాణిస్తున్న 242 మంది ప్రయాణికులు, సిబ్బంది మృతి చెందడం పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసిన ఆమె, వైద్య ఆరోగ్య కుటుంబ మంత్రిత్వ శాఖ ఉప సంఘం సభ్యురాలిగా డాక్టర్ల ఆవిష్కృత మృత్యువు మరింత బాధాకరమని పేర్కొన్నారు.మృతి చెందిన వైద్యుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు ఎంపీ పేర్కొన్నారు.



## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

చింతకాని మండలం పరిధిలోని చిన్న మండవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల స్థల దాత మాజీ సర్పంచ్ పర్చ రామచంద్ర రావు ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణి చేయడం జరిగింది... ఈ సందర్బంగా అమ్మ ఆదర్శ చైర్మన్ గుండ్ల సౌజన్య మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాల మొదటి రోజు పుస్తకాలు , నోట్ బుక్స్ యూనిఫామ్ పంపిణీ చేయడం అనేది గొప్ప విషయం, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చేర్పించేదుకు కృషి చెయ్యాలని అన్నారు... గత విద్యా సంవత్సరంలో 100% ఉత్తీర్ణత వచ్చిందని అలాగే ఈ విద్యా సంవత్సరంలో కూడా పదవ తరగతి ఫలితాలు 100శాతం వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల స్థల దాత మాజీ సర్పంచ్ పర్చ రామచంద్ర రావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెట్టి రాంబాబు , ఉపాధ్యాయులు పుల్లారావు, మంజుల , నాగేశ్వరావు, అంజత్ ఖాన్,పూర్ణ చంద్రరావు, సుధ రాణి, ఉషా పాల్గోన్నారు...



## సునీల్ కుటుంబానికి అండగా ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం

**ములుగు,తెలంగాణ ముచ్చట్లు:**

హఠాత్ మరణం చెందిన ములుగు జిల్లా ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం గౌరవ అధ్యక్షుడు భూక్య సునీల్ కుటుంబానికి ఆపత్కాలంలో అండగా ఉండేందుకు సంఘం ముందుకొచ్చింది. ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బానోతు వెంకట్ నాయక్ నేతృత్వంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన జర్నలిస్టులు సునీల్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.
ఈ క్రమంలో 30 వేల రూపాయల నగదును రాష్ట్ర అధ్యక్షుడు బానోతు వెంకట్ నాయక్ వారి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ--- రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న అన్ని జిల్లాల ట్రైబల్ జర్నలిస్టులకు టిడబ్ల్యుజెఏ అండగా ఉంటుందని తెలిపారు. "ఆపత్కాలంలో మేమున్నామనే భరోసా ఇవ్వడం మా బాధ్యత" అని ఆయన పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు బాలాజీ నాయక్, రాష్ట్ర కార్యదర్శి భాస్కర్ నాయక్, ములుగు జిల్లా అధ్యక్షుడు బానోత్ వెంకన్న, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నేతావత్ సుధాకర్, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు హుస్సేన్ నాయక్, జిల్లా కార్యదర్శి ముకులోతు శరత్, హన్మకొండ కోశాధికారి సిద్ధు నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు పోరిక, నాయకులు లావుడియా రాజు నాయక్, అజ్మీర వెంకట్ , సునీల్, పోరిక రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని పరామర్శించిన మందకృష్ణ మాదిగ

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

ప్రమాదవశాత్తు గాయపడిన జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రస్తుతం సోమాజిగూడ యశోదా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆసుపత్రికి చేరుకొని ఆయనను పరామర్శించారు. చికిత్సకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్న మందకృష్ణ మాదిగ, ఎమ్మెల్యే త్వరగా కోలుకుని సాధారణ జీవితంలోకి తిరిగి రావాలని ఆకాంక్షించారు.






# ధర్మసాగర్ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభ దినోత్సవం సందడి

**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:**
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల పాఠశాలల్లో ప్రారంభ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు ఇచ్చిన వినూత్న స్వాగతం పట్ల విద్యాశాఖ అధికారులు అభినందన వ్యక్తం చేశారు.
పాఠశాలల ప్రారంభ సందర్భంగా మంసవారు అభివృద్ధి అధికారి అనిల్ కుమార్, మండల విద్యాధికారి డాక్టర్ రామ్ధన్ పలు పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించారు. విద్యార్థులకు టెక్స్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫాంలు ఎంపీడీవో, ఎంఈఓ చేతుల మీదుగా పంపిణీ చేశారు.
విద్యార్థులలో ఉత్సాహం నింపేలా నిర్వహించిన స్వాగత కార్యక్రమాలు మెచ్చతగినవిగా నిలిచాయని, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రానా కూడా వాటిని ప్రశంసించారని ఎంఈఓ డాక్టర్ రామ్ధన్ తెలిపారు.




# కాకలుతీరిన కమ్యూనిస్టు యోధుడు



నంబూద్రిపాద్ భారతీయ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతల్లో ఒకరైన రాజకీయవేత్త, సిద్ధాంతకర్త. దేశ చరిత్ర లో గుర్తింపు పొందిన గొప్ప కమ్యూనిస్టు నాయకులు. భారత దేశంలో కాంగ్రెసేతర సంబంధిత కమ్యునిస్టు పార్టీ పక్షాన ఎన్నికైన తొలి ముఖ్యమంత్రిగా వినుతి కెక్కారు. మార్క్సవాద సూత్రబద్ధుడు, విప్లవవాది, రచయిత, చరిత్రకారుడు. మార్క్సవాద కమ్యూనిస్టు పార్టీ ఆచరణ వాదిగా, క్రియాశీలక నేతగా, 14 యేళ్ళ పాటు జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఆయన తీసుకున్న చొరవ, ముందుచూపు గల నిర్ణయాలవలనే దేశంలో ఈనాడు జాతీయ స్థాయి సంకీర్ణ ప్రభుత్వ రాజకీయాలకు భూమిక అయిందన్న మాట వాస్తవం. నంబూద్రిపాద్ కేరళలో శ్రీకారం చుట్టిన మౌలికమైన భూ సంస్కరణలు, విద్యా సంస్కరణలను అనుకరించే ప్రయత్నాలు ఈ నాటికి ఇతర భారతీయ రాష్ట్రాలలో జరుగుతూనే ఉన్నాయి. సాంప్రదాయ బ్రాహ్మణ కుటుంబ నేపథ్యం కలిగి ఉన్నా, భూస్వామి కుటుంబంలో పుట్టినా శ్రామిక వర్గ లక్ష్యాలకు అంకితమై శ్రామిక విప్లవ ఉద్యమంలో అగ్ర నాయకుడిగా ఎదిగారు.ఇఎంఎస్ నంబూద్రిపాద్ బహుముఖ ప్రజ్ఞాశాలి, మార్క్సిస్టు రుషి, నిరంతర క్రియాశీలి. అవిశ్రాంత కలం యోధులు. సాహితీ విమర్శకులు. సాంస్కృతిక సైనికుడు. పాలనా చతురులు. సిద్ధాంత, ఆచరణల సంగమం. విప్లవ మేధావి. భావితరాలకు చెరగని ఆదర్శం. ఒకనాటి భారత రాష్ట్రపతి కెఆర్ నారాయణన్ అభివర్ణించినట్లుగా 20వ శతాబ్దపు మహోన్నత వ్యక్తి. ఇ.ఎం.ఎస్. అనే పేరుతో ప్రసిద్ధికెక్కిన ఏలాంకుళం మనక్కళ్ శంకరన్ నంబూద్రిపాద్, (1909 జూన్ 13 %% 1998 మార్చి 19) 1909 జూన్ 13 నాడు, ప్రస్తుత మలప్పురం జిల్లా పెరింతాళ్మన్న తాలూకా ఏలాంకుళం గ్రామంలోని అగ్ర బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. తండ్రి పేరు పరమేశ్వరన్ నంబూద్రిపాద్. విద్యార్థి దశనుంచే శాస్త్రీయ భావాలు అలవరుచు కున్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర వహించారు. చిన్న వయసులోనే ఆయన వి.టి.భట్టాద్రిపాద్ మొదలయిన పెద్దవారికి చేయూతగా, కేరళ నంబూద్రి కుటుంబాలలో పాతుకు పోయిన కులవివక్ష, సాంప్రదాయ వాదం ధోరణులకు వ్యతిరేకంగా పోరాడారు. చదువుకునే రోజుల్లో భారత జాతీయ కాంగ్రెస్ సహచర్యంతో స్వాతంత్ర్య సంగ్రామంలో తీవ్ర కృషి చేసారు. 1931లో కాలేజీని వదిలి స్వాతంత్ర్య పోరాటంలో చేరారు. సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించారు. అప్పటినుంచి ఆయన దేశ స్వాతంత్ర్యం కోసం సాగిన కాంగ్రెస్ ఉద్యమంలో ముఖ్యపాత్ర పోషించారు. కేరళలో కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ స్థాపకుల్లో ఒకరుగా వున్నారు. 1934 లో ఆయన కాంగ్రెస్ పార్టీ సోషలిస్టు పార్టీ అఖిల భారత ఉమ్మడి కాలంలో కాంగ్రెస్ పార్టీకి, కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా మార్క్సిజంతో పరిచయం చేశారు. 1936 లో కేరళలో కమ్యూనిస్ట్ పార్టీ వ్యవస్థాపక బృందాన్ని ఏర్పాటు చేసిన ఐదుగురు సభ్యుల్లో ఆయన ఒకరు. నంబూద్రిపాద్ కేరళలో ఒక శక్తివంతమైన కమ్యూనిస్ట్ ఉద్యమం అభివృద్ధికి పునాదులు వేశారు. సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం, భూస్వామ్య వ్యతిరేక పోరాటం. రెండు పోరాటాలకు ఆయన ప్రాతినిధ్యం వహించారు. కేరళను ఏకీకృత భాషా రాష్ట్రంగా ఏర్పర్చడానికి దారితీసిన ఐక్య కేరళ ముఖ్య ప్రతిపాదకులలో ఆయన ఒకరు. నంబూద్రిపాద్ మొట్టమొదట 1939 లో మద్రాసు ప్రొవిన్షియల్ శాసనసభకు ఎన్నికయ్యారు. కమ్యునిస్ట్ పార్టీని విస్తృత పరచడానికి ఆయన తన వాటగా వచ్చిన ఆస్తిని పార్టీకి విరాళంగా ఇచ్చాడు. అతను 1939 42 మరియు 194850 మధ్య అజ్ఞాతంలోకి వెళ్ళారు. ఆయన 1941 లో భారత కమ్యూనిస్టు పార్టీ సెంట్రల్ కమిటీకి ఎన్నికయ్యారు. డిసెంబరు, 1950 లో సిపిఐ పొలిట్ బ్యూరో సభ్యుడిగా, సెక్రటేరియట్ సభ్యునిగా పని చేశారు.1957 లో కేరళ రాష్ట్రం ఏర్పడిన తరువాత జరిగిన మొదటి ఎన్నికలలో కమ్యూనిస్ట్ పార్టీ మెజారిటీ సాధించడంతో 1957 ఏప్రిల్ 5 నాడు కేరళ రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టి భారత దేశంలో మొట్టమొదటి కమ్యూనిస్ట్ ముఖ్యమంత్రిగా రికార్డులకెక్కారు. త్వరలోనే భూ సంస్కరణల చట్టాన్ని,విద్యా చట్టాన్ని తీసుకు వచ్చారు. వివాదాస్పదమైన పరిస్థితుల్లో 1959 లో కేంద్ర ప్రభుత్వం, భారత రాజ్యాంగం లోని 356 వ ప్రకరణం అనుసరించి రాష్ట్రపతి పాలన విధిస్తూ ఆ ప్రభుత్వాన్ని కూల్చి వేసింది. కేరళ శాసన సభకు 196064, తిరిగి 197077 కాలంలో ప్రతిపక్ష నాయకునిగా వ్యవహరించారు.1967 లో రెండవసారి ముఖ్యమంత్రి కావడానికి నంబూద్రిపాద్ ముస్లిమ్ లీగ్ తో సహా 7 పార్టీల మద్దతు స్వీకరించారు. 1964 లో సిపిఐ (ఎం) ను స్థాపించిన తరువాత ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నుండి అందులో చేరారు. 1964 లో జరిగిన అఖిల భారత మహాసభలో పార్టీలో కేంద్ర కమిటీ మరియు పార్టీ పొలిట్ బ్యూరోకు ఎన్నికయ్యారు. ఆయన మరణం వరకు ఈ పదవిలో కొనసాగారు. 1977 లో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) ప్రధాన కార్యదర్శిగా పదవిని చేబట్టి 1992 వరకు ఆ బాధ్యతలను నిర్వహించారు. అన్ని వామపక్ష, ప్రజాస్వామ్య, లౌకిక శక్తులను సమీకరించడంలో ఆయన నాయకత్వం అమూల్యమైనది. ఒక తెలివైన మార్క్సిస్ట్ సిద్ధాంతకర్తగా, భారతీయ సమాజంలో పరిస్థితులకు అనుగుణంగా మార్క్సిజం లెనినిజం అన్వయించడంతో పాటు భారతీయ విప్లవం యొక్క వ్యూహానికి అనుగుణంగా సాగించాల్సిన, సాగించిన కృషిని ఆయన రచించారు. ఆయన వ్రాసిన పలు గ్రంథాలలో కేరళ చరిత్ర అనే పుస్తకం బహుళ ప్రాచుర్యం పొందింది.భూమి సంబంధాలు, కేరళ, సమాజం,రాజకీయాలు,మార్క్సిస్టు తత్వశాస్త్రం,సాహిత్యం మరియు చరిత్రలపై ఆయన వ్రాసిన రచనలతో ఆయన్ను దేశంలోనే గాక ప్రపంచంలోనే అత్యంత ప్రభావవంతమైన కమ్యూనిస్టు ఆలోచనా పరులలో ఒకరిగా గుర్తించ బడ్డాయి. విశిష్ట మార్క్సిస్ట్ సూత్రవేత్తగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా, ఆయన ముందు చూపుకు నిజాయితీ నిబద్ధతలకు కేరళ సాధించిన అభివృద్ధే తార్కాణం. ప్రజల యోజన ద్వారా కేరళలో అధికార, వనరుల వికేంద్రీకరణకు, అక్షరాస్యతా ఉద్యమానికి కృషి చేసారు. ఆంగ్ల, మలయాళ భాషల్లో అనేక పుస్తకాలు రచించిన నంబూద్రిపాద్ పత్రికా విలేఖరిగా కూడా సుపరిచితుడే. ఈ నాటికీ కేరళలో ఆయన పేరు, ఒకప్పటి ఈయన ప్రభుత్వ పనితీరుల గుఱించి దినదినం గొప్పగా చెప్పుకుంటూనే ఉంటారు. నంబూద్రిపాద్ 1998 మార్చి 19 న మరణించారు.

# పదకొండేళ్లలో ఆర్థిక పతనం



ప్రధాని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు అయింది. ఆయన పాలన ప్రైవేటీకరణ, సరళీకరణ, ప్రపంచీకరణ ఆర్థిక విధానాల చుట్టూ కొనసాగుతూ ఉంది. రక్షణ, రైల్వేలతో సహా అనేక రంగాల్లో ఎక్కువ విదేశీ పెట్టుబడులను అనుమతించడానికి మోడీ ప్రభుత్వం భారతదేశ విదేశీ పెట్టుబడి విధానాలను సరళీకరించింది. దేశ, విదేశీ బడా పెట్టుబడిదారుల ప్రయోజనాలకు అనుకూలంగా దేశఆర్థిక విధానాలు అమలు చేస్తున్నది. ఫలితంగా దేశంలో ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, ఉపాధి సమస్య తీవ్రంగా ఉంది. భారతదేశాన్ని ప్రపంచ తయారీ కేంద్రంగా మార్చేందుకంటూ దేశ, విదేశీ కంపెనీలు దేశంలో ఉత్పత్తులు తయారు చేయటాన్ని ప్రోత్సహించడానికి 2014 సెప్టెంబర్‌లో మోడీ ప్రభుత్వం 'మేక్ ఇన్ ఇండియా' ప్రవేశ పెట్టింది. దీని ద్వారా విదేశీ కార్పొరేట్ సంస్థలు భారత మార్కెట్‌లో ఎక్కువ వాటాను స్వాధీనం చేసుకోవటానికి వీలు కల్పించింది. 'మేక్ ఇన్ ఇండియా' లక్ష్యం తయారీ రంగం వృద్ధి రేటుని సంవత్సరానికి 12.14% పెంచటం, 2022 నాటికి జిడిపికి తయారీ రంగం వాటాను 25% పెంచటం. (తర్వాత దీన్ని 2025కి సవరించారు) 2022 నాటికి ఆర్థిక వ్యవస్థలో 100 మిలియన్ల అదనపు తయారీ ఉద్యోగాలు సృష్టించటం. వీటిని సాధించడంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. 2022 నాటికి జిడిపి తయారీ రంగం వాటా 25 శాతానికి చేరుకుంటుందని అంచనా వేయగా, 201314లో 16.7% ఉండగా, 2023 24 నాటికి 15.9 శాతానికి జిడిపి పడిపోయింది. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పించకపోగా, ప్రభుత్వ రంగ సంస్థల్లోని లక్షలాది ఉద్యోగాలు తొలగించారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందినట్లు మోడీ ప్రభుత్వం ప్రచారం చేస్తున్నది. ఆర్థిక వ్యత్యాసాల్లోనూ, అప్పులు చేయడంలోనూ, ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడంలోనూ, పేదరికంలోనూ, ఉద్యోగాలు కల్పించకపోవటంలోను మోడీ ప్రభుత్వం సాధించిన అభివృద్ధి మాత్రం వాస్తవం.

నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు జరుపుతున్న ఆర్థిక విధానాలు కేవలం శత కోటీశ్వర్లకు మేలు చేయగా, పేదలకు తీవ్ర సమస్యలు సృష్టించింది. 2015లో భారత్ లో శత కోటీశ్వర్లు 97 మంది ఉండగా, ప్రస్తుతం వారి సంఖ్య 210 కి చేరింది. దీన్ని గమనిస్తే దేశ సంపద పేదల దరి చేరలేదనేది సుస్పష్టం. ఒక శాతం భారత జనాభా వద్ద 40 శాతం సంపద ఉంటే, 50 శాతం ఉన్న పేద వర్గాల వద్ద కేవలం 3 శాతం సంపద ఉంది. మోడీ ఆర్థిక విధానాలు పేదలను పేదలుగానే ఉంచింది. 2011 నుంచి ప్రభుత్వం పేదరికం, ఉపాధిపై అధికార డేటా ప్రకటించక పోవటంతో భారత ఆర్థిక పరిస్థితులను అంచనా వేయటం సాధ్యం కావటం లేదు. భారత ప్రభుత్వ గణాంక సంస్థ పేదరికం, ఉపాధిపై నిర్వహించే సర్వేలు నమ్మదగినవి కావని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.2014లో మోడీ అధికారంలోకి వచ్చే నాటికి దేశానికి రూ. 84 లక్షల కోట్ల అప్పు ఉంది. ఇందులో స్వదేశీ అప్పు రూ. 47.34 లక్షల కోట్లు కాగా, విదేశీ అప్పులు రూ. 37.4 లక్షల కోట్లు కాగా, 2025 నాటికి దేశం రూ. 224 లక్షల కోట్ల అప్పులకు చేరింది. ఇందులో స్వదేశీ అప్పులు రూ. 166.57 లక్షల కోట్లు కాగా, విదేశీ అప్పులు 57.4 లక్షల కోట్ల రూపాయలుగా ఉంది. మోడీ అధికారం చేపట్టిన తర్వాత అంతర్జాతీయ మార్కెట్‌లో మన రూపాయి విలువ బాగా దిగజారింది. మోడీ అధికారంలోకి వచ్చే నాటికి అంతర్జాతీయ మార్కెట్‌లో డాలర్‌కు రూపాయి విలువ 60 రూపాయలుగా ఉంటే, మోడీ పాలనలో ఇప్పుడు 86 రూపాయలుగా ఉంది. తాజా లెక్కల ప్రకారం ఆహార సూచికలో ప్రపంచంలోని 127 దేశాల్లో భారత దేశం 105 స్థానంలో ఉంది. మోడీ అధికారంలోకి వచ్చిన 10 సంవత్సరాల కాలంలో దేశ ఆకలి సూచిక స్కోరు 28.8 నుంచి 27.38కి మారింది.

అదే కాలంలో పాకిస్తాన్‌లో స్కోర్ 29.8 నుండి 27.98 తగ్గింది. దేశ తలసరి ఆదాయంలో భారత్ 136వ స్థానంలో ఉండగా, అతిపేద దేశం శ్రీలంక 133వ స్థానంలో ఉంది. అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రకారం భారత ఆర్థిక వ్యవస్థ 2024లో 6.5%తో అభివృద్ధి చెందుతుందని అంచనా వేయబడిరది. ఇది మరే ఇతర దేశాల ఆర్థిక వ్యవస్థల కన్నా ఎక్కువగా ప్రచారం చేయబడుతున్నది. అది వాస్తవం కాదు. 1987లో చైనా భారత ఆర్థిక ఆదాయం 0.27 ట్రిలియన్ల డాలర్లతో సమానంగా ఉన్నాయి. 2025 నాటికి భారత జిడిపి 4.19 ట్రిలియన్ డాలర్లు కాగా, చైనా జిడిపి 19.23 ట్రిలియన్ డాలర్లు. అంటే భారత్ కన్నా నాలుగు రెట్లు పైగా ఎక్కువ. ప్రస్తుతం చైనా తలసరి ఆదాయం 13,687 డాలర్లు కాగా, భారత తలసరి ఆదాయం 2,880 డాలర్లు మాత్రమే. పేదలకు ఈ ఆదాయం కూడా లేదు. దీన్ని గమనిస్తే భారత ఆర్థిక వ్యవస్థ పెరుగుదల వాస్తవ రూపంలో లేదని అర్థమవుతుంది.

11 సంవత్సరాల మోడీ ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ రంగ సంస్థలను, ఆస్తులను పెద్ద ఎత్తున అమ్మకాలకు పెట్టారు. దీన్ని సమర్థించుకోవటానికి, ప్రభుత్వం వ్యాపారం చేయదని అది ప్రభుత్వ విధానం కాదని, ప్రభుత్వ సంస్థలను, ఆస్తులను అమ్మి ఆ డబ్బులను ప్రజాసంక్షేమానికి ఉపయోగిస్తామని చెప్పటంలో వంచన దాగి ఉంది. ప్రధాని మోడీ ఒక విషయాన్ని మభ్యపెట్టే ప్రయత్నం చేశారు. ప్రభుత్వ సంస్థలు, ఆస్తులు ప్రజా సంక్షేమం కోసం ఉన్నవే గాని లాభాల కోసం ఏర్పాటు చేసినవి కాదు. ప్రజా సంక్షేమం పట్టని మోడీ ప్రభుత్వం, ప్రభుత్వ సంస్థలను, ఆస్తులను బడా పెట్టుబడిదారులకు కారుచవకగా అమ్ముతున్నది. తొలి ఐదు సంవత్సరాల పాలనలో ప్రభుత్వ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణ, ప్రభుత్వ సంస్థల్లో వాటాల విక్రయం ద్వారా 3 లక్షల కోట్ల రూపాయలను మోడీ ప్రభుత్వం పొందింది. మలి విడత పాలనలో 1.5 లక్షల కోట్లను పొందింది. ఈ విధంగా ప్రభుత్వ రంగ సంస్థలను, ఆస్తులను ప్రైవేట్ సంస్థల పరం చేస్తున్నది. మొండి పారు బకాయిల పేరుతో బడా పారిశ్రామిక వేత్తలు బ్యాంకులకు చెల్లించాల్సిన దాదాపు రూ. 14 లక్షల కోట్ల అప్పులను రద్దు చేయడం మోడీ ప్రభుత్వ విధానాలకు అద్దం పడుతున్నది. మోడీ ప్రభుత్వ విధానాల ఫలితంగా వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో ఉంది. దేశంలో పని చేసే జనాభాలో 60% దాక వ్యవసాయ రంగం మీద ఆధారపడి జీవిస్తున్నారు. 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని చెప్పిన మోడీ అందుకు విరుద్ధంగా రైతాంగ వ్యతిరేక విధానాలు అమలు జరుపుతున్నారు. పంటలకు న్యాయమైన ధరలు ప్రకటించి వాటికి చట్టబద్ధత కల్పించటానికి వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. ఫలితంగా రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారు. మూడు వ్యవసాయ చట్టాల ద్వారా పంటల కొనుగోళ్ల నుంచి తప్పుకున్నట్లు ప్రకటించింది. రైతుల ఆందోళనతో మూడు చట్టాలు రద్దు చేసినా, వాటిని దొడ్డిదారిన అమలు చేస్తున్నది. విత్తనాలు, ఎరువుల, పురుగుమందుల ధరలు అరికట్టలేకపోయింది.

గ్రామీణ గణాంకాల శాఖ 2021 సెప్టెంబర్ 10న ప్రకటించిన శాంపిల్ సర్వే ప్రకారం చిన్న రైతులకు వ్యవసాయం ద్వారా రోజువారీ లభించే సగటు ఆదాయం 27 రూపాయలు. నెలకు 816 రూపాయలు. వ్యవసాయ ఆదాయంతోపాటు ఇతర మార్గాల ద్వారా వచ్చే ఆదాయం కలుపుకుంటే కుటుంబ ఆదాయం కొంత పెరుగుతుంది. 2012 13 లో కుటుంబాల సగటు అప్పు రూ. 47 వేలు కాగా, నేడు రూ. 80 వేలకు పైగా ఉంది. తెలుగు రాష్ట్రాల్లో రూ. 2 లక్షలకు పైగా ఈ అప్పు ఉంది. అప్పుల ఊబి నుంచి బయటపడలేక 4 లక్షల దాకా రైతులు బలవన్మరణాల పాలయ్యారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక, రాజకీయ విధానాల వల్ల వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు తీవ్ర సంక్షోభంలో ఉన్నాయి. గ్రామీణ, పట్టణ పేదలు, కార్మికులు ఉపాధికి దూరమవుతున్నారు. నిరుద్యోగం పెరుగుతూ ఉంటే, మరో పక్క సంపద కేంద్రీకరణ పెరిగింది. దేశం అప్పుల్లో కూరుకుపోయింది. మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశ ప్రజల ఐక్యంగా ఉద్యమించాలి.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# అహ్మదాబాద్ విమాన ప్రమాదం బాధాకరం

- టీఎంజెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేష్ బొల్లెపాక

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**



అహ్మదాబాద్ విమానాశ్రయం సమీప ఎయిర్ ఇండియా విమానం గురువారం జరిగిన ప్రమాదంలో పలువురు ప్రయాణికులు, కళాశాల విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ (టీఎంజెఎఫ్) రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ రాజేష్ బొల్లెపాక పేర్కొన్నారు. ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఆయన, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. క్షతగాత్రులకు తగిన మెరుగైన వైద్య సేవలు వెంటనే అందజేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. అలాగే ఈ విషాద సమయంలో ప్రభుత్వం బాధిత కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవాలని రాజేష్ బొల్లెపాక కోరారు.




# ఇండ్ల స్థలాలు కోల్పోతున్న పేదలకు అండగా అఖిలపక్ష నాయకులు

- పేదలకు కేటాయించిన ఇండ్లస్థలాలు వారికే ఇవ్వాలి

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ఖమ్మం జిల్లా, రఘునాథపాలెం మండలం, రఘునాథపాలెం సర్వే నెం. 218 నందు ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలను బై బ్యాక్ తీసుకోవాలన్న ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఇండ్ల స్థలాల బాధితుల తరుపున అఖిలపక్ష నాయకులు గురువారం రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, ఇతర నాయకులు మాట్లాడుతూ... రఘునాథపాలెం సర్వే నెం. 218 నందు 2009 లో కాంగ్రెస్ ప్రభుత్వం దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి హయాంలో ఇండ్ల పట్టాలు ఇచ్చారని, తరువాత 2018 నందు తెలంగాణ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పట్టాలను మార్చి తెలంగాణ ప్రభుత్వం పేరుతో 725 మందికి ఒక్కొక్కరికి 75 గజముల చొప్పున ఇండ్ల స్థలాన్ని కేటాయించి పట్టాలు ఇచ్చారని అన్నారు. అట్టి స్థలములలో ప్రభుత్వం వారు ఎటువంటి సౌకర్యములు కల్పించనప్పటికీ స్వంత ఖర్చులతో నీటి ట్యాంకర్ల ద్వారా నీరు కొనుగోలు చేసుకొని బేస్మెంట్లు నిర్మాణము చేసుకున్నారని అన్నారు. ఒక్కొక్క ప్లాట్ కు ఆ రోజులలోనే సుమారుగా 70 వేల నుండి లక్ష రూపాయల వరకు ఖర్చు చేసి కట్టుకున్నారన్నారు. కానీ ఇటీవల కాలంలో నాగ్ పూర్ అమరావతి నేషనల్ హైవే ఇదే ప్లాట్స్ మధ్య నుండి వెళుతుందని ప్లాట్స్ నందు సర్వే చేసినారు. అట్టి ప్లాట్లలో 261 ప్లాట్స్ రోడ్డు కి పోయాయని సర్వే చేసినారు. బాధితులు అందరు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఆర్డిఓ, రఘునాథపాలెం తహశీల్దార్, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా వారందరికీ కలిసి ప్లాట్స్ నుండి రోడ్ అలైన్మెంట్ మార్చాలని విన్నవించుకున్నారన్నారు. అధికారులు రోడ్ క్రింద పోయిన ప్లాట్స్ వారికి కూడా న్యాయం చేస్తామని, తగిన నష్టపరిహారం ఇవ్వడం లేదా మరో చోట ఇండ్ల స్థలాలు కోల్పోయిన వారికి స్థలాలు కేటాయిస్తామని చెప్పారన్నారు. మిగిలిన ప్లాట్స్ నందు ఇండ్ల నిర్మాణము చేసుకొనుటకు ఎటువంటి ఆటంకము లేదని చెప్పినారు. తరువాత ఇండ్ల పట్టాలు ఇచ్చిన స్థలాలలో యంగ్ ఇండియా స్కూల్ కి 30 ఎకరాల స్థల సేకరణలో భాగంగా మళ్ళీ ఇదే ప్లాట్స్ లో స్థలం కేటాయించారని అన్నారు. ఈ విషయం తెలుసుకొని బాధితులు అధికారులను వివరణ కోరగా మీకు ఇచ్చిన ఇండ్ల స్థలాలు ప్రభుత్వం బై బ్యాక్ తీసుకుందని, అక్కడ ఎవ్వరికి ఇండ్ల స్థలాలు లేవని అంటున్నారు. మంత్రి, జిల్లా కలెక్టర్ బాధితులకు ఇంటి నిర్మాణము చేసుకోండని చెప్పినా అనుమతి ఇవ్వకుండా అధికారులు ఆఫీసుల చుట్టూ త్రిప్పుచున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. చివరికి ప్రభుత్వం, అధికారుల మధ్య సమన్వయ లోపం వలన 725 మంది కుటుంబాలు అంటే సుమారుగా 3 వేల మంది భవితవ్యం ప్రశ్నార్థకమైనదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం యంగ్ ఇండియా స్కూల్ కొరకు తీసుకున్నామని చెబుతున్న పేదల ఇండ్ల స్థలాలు వారికే కేటాయించాలని, అట్టి స్థలాలలో ఇండ్ల నిర్మాణము చేసుకొనుట కొరకు నీటి వసతి, రోడ్లు, కరెంట్ తదితర సదుపాయాలు కల్పించడమే కాకుండా ప్రతి ఇంటి నిర్మాణం కొరకు ప్రభుత్వమే 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అన్ని పార్టీలను కలుపుకొని అఖిల పక్షం ఆధ్వర్యంలో బాదితుల పక్షాన ఎటువంటి పోరాటానికైనా వెనుకాడబోమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, బిఆర్ఎస్, బిఎస్పి, సిపిఐ, సిపిఐ(ఎం.యల్. మాస్ లైన్), కెవిపిఎస్, ఎస్ఎఫ్ఐ తదితర పార్టీ ల నుండి నున్నా నాగేశ్వరరావు, పగడాల నాగరాజు, బుర్ర ఉపేంద్ర సాహు, మేకల శ్రీనివాస్, వై. విక్రమ్, ఆవుల మంగతాయారు, రాంబాబు, నవీన్ రెడ్డి, పల్లెపోగు విజయ్, బి. ఉపేందర్, మనోహర్, శ్రీధర్, శ్రీను, ప్రసాద్, గోపాలరావు, టి. ప్రవీణ్, షకీనా తదితరులు పాల్గొన్నారు.

# వ్యసనం!

రాయటంనాకొకవ్యసనం
సప్తవ్యసనాల్లోఇదుందా!
ఉండొచ్చు!లేకపోవచ్చు!
రోజూ రాయాలన్న కోరిక
వ్యసనంకాకఏమౌతుంది!

సప్త వ్యసనాలే కాదు!
ఏడు ఏడు పద్నాలుగు
వ్యసనాలనిపెద్దలఉవాచ

తాగుడు తిరుగుడు సరే
జూదం పెద్ద వ్యసనం!

తిట్టటం,కొట్టటం,అబద్ధం
ఇంతవరకేనాకుతెలుసు!
శబ్దరత్నాకారంతిరగెయ్యి
మిగిలినవన్నీదొరకొచ్చు!
అయినవాటితోపనిలేదు!

'అతి'ఏదైనా వ్యసనమే!
తిండికూడాపెద్దవ్యసనం
వివరాలుడా.పి.వి సత్య
నారాయణగారినిఅడుగ

నష్టాలను వివరిస్తారు!

ఇంతకీ నేను చెప్పేది-
రాయటం నా వ్యసనం!
దానిగురించిరేకాచంద్ర
శేఖర్ గారు నాకవిత-
వేకువకోడికూతంటారు!

వ్యసనాల్లో మంచి చెడు
ఉంటే నాదిమంచివ్యసనం
కోడికూత పోలికునకు
అక్కిరాజుకవిత సమా
జానికి మేల్కొలుపు!



రచన :
తమ్మినేని అక్కిరాజు
హైదరాబాద్

# ఆన్లైన్ జీరో పర్మిట్‌ను వెంటనే అమలు చేయాలి

- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**



ఇసుక, కంకర వంటి చిన్న తరహా ఖనిజాల కోసం ఆన్లైన్ జీరో పర్మిట్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లో మైనింగ్, రెవెన్యూ, పోలీస్, రవాణా, టీజీఎండిసి తదితర శాఖల అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆమె ఈ విషయాన్ని స్పష్టం చేశారు.

సమావేశంలో మైనింగ్ శాఖ ఏడి రవిశంకర్ ఖనిజ అనుమతుల ప్రక్రియ, జీరో పర్మిట్ విధానం, టీజీఎండిసి ద్వారా అనుమతుల విధానంపై వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పనులు నిర్వహించే కాంట్రాక్టర్లు జీరో పర్మిట్ కు ఆన్లైన్ లో దరఖాస్తు చేస్తే వెంటనే ఆమోదించాల్సిందిగా ఇంజనీరింగ్ శాఖలను ఆదేశించారు. ఇది అక్రమ ఖనిజ రవాణా నివారణకు దోహదపడుతుందని పేర్కొన్నారు. అవసరమైన ఇసుక పరిమాణాన్ని టీజీఎండిసికి ముందుగా తెలియజేయాలన్నారు.

జిల్లాలో 1, 2 వర్గాల వాగులలో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాపై చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను సాండ్ బజార్ ద్వారా సరఫరా చేయాలన్నారు. ధర్మసాగర్, హసన్‌పర్తి, ఆత్మకూర్ మండలాల్లో సాండ్ బజార్‌ల కోసం తహసీల్దార్లు ఐదు ఎకరాల భూమిని గుర్తించాలని ఆదేశించారు. శుక్రవారం నుంచి లబ్ధిదారులకు ఇసుక కొనుగోలుకు కూపన్లు అందజేయాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు ఒకే రేటు ప్రకారం ధరల నియంత్రణ కోసం మండల స్థాయిలో ప్రైస్ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు.

జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, ఇష్టారీతిన ఇసుక లేదా ఇతర ఖనిజాల తవ్వకాన్ని అరికట్టాలని, నియమ నిబంధనల మేరకు అనుమతులు పొందాల్సిందిగా కాంట్రాక్టర్లకు అధికారులు స్పష్టం చేయాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవి. గణేష్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, ఏసీపీలు, ఇంజనీరింగ్ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# వెంకటేష్ జ్ఞాపకార్థ సభలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే న డాక్టర్ రాజయ్య

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షులు వేముల వెంకటేష్ దశ దిన జ్ఞాపకార్థంగా గురువారం ఏర్పాటు చేసిన సభలో తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన డాక్టర్ రాజయ్య, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ – "వెంకటేష్ గారితో నాకు ప్రత్యేక అనుబంధం ఉంది. వారి స్ఫూర్తితోనే నా నియోజకవర్గం చిల్పూర్ మండల ఎంపీపీగా వడ్డెర వర్గానికి చెందిన వ్యక్తిని ఎంపిక చేశాను. గతంలో వడ్డెర సామాజిక వర్గ ప్రజాప్రతినిధుల సన్మాన సభలో కూడా నన్ను ఆహ్వానించిన సందర్భం ఉంది," అని గుర్తుచేశారు. వెంకటేష్ అంతా వడ్డెర సమాజ అభ్యున్నతికే అంకితం చేసిన వ్యక్తిగా కొనియాడిన రాజయ్య, "వారు ఇక మన మధ్యలో లేరన్నా వారి ఆలోచనలు, ఆశయాలతోనే ఈ వర్గానికి చెందిన నాయకులు ముందుకు సాగాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ బీసీ కమిషన్ చైర్మన్ కృష్ణ మోహన్, రిటైర్డ్ కలెక్టర్ చిరంజీవులు, జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి వడ్డెర సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ పాఠశాలలు మీ పిల్లల భవితకు పునాదులు

- తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి
- ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుంది
- ప్రధానోపాధ్యాయులు వరప్రసాద్ రావు

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని పెద్దమందడి మండలం మోజర్ల మద్దిగట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరప్రసాద్ రావు అన్నారు. గురువారం పాఠశాల పున ప్రారంభం సందర్భంగా.. విద్యార్థులు తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరప్రసాదరావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల పున ప్రారంభం రోజే ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఉచిత దుస్తులు విద్యార్థులకు అందించడం జరిగిందని తెలిపారు. ఈ సౌకర్యాలను విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య విద్యార్థులకు అందుతుందని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల సమక్షంలో విలువలతో కూడిన విద్యాబోధన ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం మౌలిక వసతులు, విద్యార్థులకు అన్ని రకములైన వసతులు కల్పించబడుతున్నాయని అన్నారు. అనంతరం తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోట్ పుస్తకాలు, ఉచిత దుస్తులు విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి పనులు ప్రారంబించిన ఎమ్మెల్యే నాగరాజు

**వర్ధన్నపేట,తెలంగాణ ముచ్చట్లు:**





వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణంలోని 12వ వార్డు లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారాలు కొక్కుల శోభ ఇంటి వద్ద ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ, ముగ్గుపోసే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొని పనులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ఉందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులకు రూ.5 లక్షల వరకు మంజూరు చేయనున్నట్టు తెలిపారు. ఉచిత ఇసుక అందుబాటులో ఉంచుతామని చెప్పారు. లబ్ధిదారులు ఎటువంటి లంచాలు ఇవ్వకుండా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందాలని సూచించారు. ఎవరైనా అవినీతికి పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామం రాష్ట్రంలో ఉండదని పేర్కొన్న ఆయన, పదేళ్ల విరామం తర్వాత ఇప్పుడు మళ్లీ ఈ పథకం ద్వారా పేదలకు సొంతింటి కల నెరవేరనుందని వివరించారు. మహిళా సంఘాల ద్వారా రుణాలు పొందేందుకు లబ్ధిదారులు అవకాశాన్ని వినియోగించుకోవచ్చని సూచించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇండ్ల నిర్మాణం జరగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుధీర్, ఎమ్మార్వో విజయ్ సాగర్, ఏఎంసీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు అబ్బిడి రాజిరెడ్డి, మైస సురేష్, ఎద్దు సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలే పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాదులు

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వర్ధన్నపేట,తెలంగాణ ముచ్చట్లు:**





వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణంలోని ఫిరంగిగడ్డ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం 'అమ్మ మాట అంగన్వాడీ బాట' కార్యక్రమాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు. ఐసీడీఎస్ వర్ధన్నపేట ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ లలిత ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం చిన్నారులకు ఎమ్మెల్యే స్వయంగా అక్షరాభ్యాసం చేయించి, వారితో ఆప్యాయంగా మాట్లాడారు. ప్రారంభదినాన్ని పురస్కరించుకుని చిన్నారులు, గర్భిణీ స్త్రీలకు మధ్యాహ్న భోజనంగా ఎగ్ బిర్యానీ వడ్డించారు.

కేంద్రంలో ఏర్పాటు చేసిన న్యూట్రి గార్డెన్స్‌లో కూరగాయల విత్తనాలు నాటే కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. చిన్నారుల అవసరాలు, అభిరుచులు తెలుసుకుంటూ, అంగన్వాడీ కేంద్రాలు వారి భవిష్యత్తుకు బలమైన పునాదిగా మారాలని అన్నారు. మెరుగైన సేవలు అందించేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో బాలామృతం, గుడ్లు, కందిపప్పు వంటి పౌష్టికాహారం సరైన మోతాదులో అందించబడుతోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకాన్ని పెంపొందిస్తూ, అంగన్వాడీలో చేరే పిల్లలు భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యాభ్యాసం కొనసాగించాలని తల్లిదండ్రులను, అధికారులను ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ అధికారి రాజమణి, మున్సిపల్ చైర్మన్ సుధీర్, ఏఎంసీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, ఐసీడీఎస్ సీడీపీవో దేహోర, టీచర్లు, ఆయాలు, చిన్నారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్బిడి రాజిరెడ్డి, మైస సురేష్, ఎద్దు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక


# అమ్మాయిలు.. జడ వేసుకొంటున్నారా.?



అనేక సంప్రదయల్లో జడకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. జడ వేసుకోవడం కేశాలంకరణ కోసం మాత్రమే అని కొంతమంది అనుకొంటారు. ప్రస్తుతకాలంలో కొన్ని ముఖ్య సమయాల్లో మాత్రమే వనితలు జడ వేసుకొంటున్నారు. అయితే మీరు రోజు జడ వేసుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. మరి జడతో కలిగే లాభాలు ఏంటి.? జడ జుట్టు తేమను లాక్ చేస్తుంది: అల్లిక మీ జుట్టు సహజ తేమను కాపాడటానికి సహాయపడుతుంది. తద్వారా కేశాలు వాతావరణా మార్పులకు గురికాకుండా ఉంటాయి. మీ జుట్టును ప్రతిరోజూ స్టైలింగ్ చేసే అలవాటు కలిగి ఉంటే, జడ మీ జుట్టును రక్షించుకోవడానికి గొప్ప మార్గం. మీ జుట్టును మూలకాల నుంచి రక్షించడంలో సహాయపడే సులభమైన శైలి జుట్టు అల్లిక మాత్రమే. నెత్తిమీద చర్మం రక్షణ: ఆరోగ్యకరమైన జుట్టుకు తలపై చర్మం కీలకం. నెత్తిమీద చర్మం పొడిగా, పొలుసులుగా మారకుండా ఉండాలంటే జడ మాత్రమే బెస్ట్ ఆప్షన్. ఇది నెత్తి మీద ఫంగస్ సమస్యను దూరం చేస్తుంది. దీనివల్ల చుండ్రు సమస్య ఉండదు. జుట్టు చివర్లు చీలిపోవడాన్ని తగ్గిస్తుంది: రోజువారీ కాలుష్యం, ఎండతో సహా వేడికి ఎక్కువగా గురికావడం వల్ల జుట్టు గరుకుగా మారుతుంది. దీంతో జుట్టు చివర్లు చీలిపోతాయి. బహుళ హెయిర్ స్టైలింగ్ రొటీన్‌లు కూడా చివర్లు దెబ్బతినడానికి దారితీయవచ్చు. కాబట్టి జడ వేసుకోవడం వాళ్ళ జుట్టు పోషణ లభించి చివర్లు చీలిపోవడం దూరం అవుతుంది. జుట్టు పెరుగుదలలో సహాయపడుతుంది: జడ ఆరోగ్యకరమైన జుట్టును నిర్వహించడానికి, మీ జుట్టును పెంచడానికి సహాయపడుతుంది. ప్రతి రోజూ జుట్టుకు జడ వేసుకోవడం వల్ల హెయిర్ పెరుగుతుంది. అయితే చాలా గట్టిగా ఉన్న జడ జుట్టును వదులుగా ఉంచడం కంటే ఎక్కువ నష్టాన్ని కలిగిస్తాయి. జడను జాగ్రత్తగా చూసుకోవడానికి చిట్కాలు: సున్నితంగా కడగడం వల్ల మీ హెయిర్‌స్టైల్ దెబ్బతినదు. నీటిని సున్నితంగా పిండండి, దానిని స్క్రబ్ చేయవద్దు. అలాగే నూనెను తరచు రాస్తూ ఉండాలి. తక్షణ ప్రభావాలను పొందడానికి డ్రై షాంపూ లేదా ఇతర రసాయన ఆధారిత జుట్టు సంరక్షణ ఉత్పత్తులను ఉపయోగించకుండా ఉండండి.




# సన్నబడాలంటే అన్నం మానేస్తున్నారా..!

బరువు తగ్గడం అనేది చాలామందికి ఒక పెద్ద లక్ష్యం. ఈ ప్రయాణంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. సాధారణంగా బియ్యాన్ని బరువు పెరగడానికి కారణమని భావిస్తారు. కానీ, సరైన రకం బియ్యాన్ని, సరైన పద్ధతిలో తీసుకుంటే బరువు తగ్గడంలో బియ్యం మీకు సహాయపడుతుంది. నేటి కాలంలో బరువు తగ్గడం అనేది చాలామందికి ఒక పెద్ద లక్ష్యం. బరువు తగ్గడానికి అనేక అంశాలు కీలకం. ప్రతి వ్యక్తికి ఒకే పద్ధతి పనిచేయకపోవచ్చు. ఆహారం బరువు నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తుంది. సరైన బియ్యం రకాన్ని, సరైన పద్ధతిలో తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయి. 1. బ్రౌన్ రైస్ (దంపుడు బియ్యం): ఇది తవుడు, మొలకెత్తిన భాగం చెక్కుచెదరకుండా ఉండే సంపూర్ణ ధాన్యం. బ్రౌన్ రైస్ ఫైబర్, విటమిన్లు, ఖనిజాలతో సమృద్ధిగా ఉంటుంది. ఇందులో ఉండే అధిక ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతుంది. ఆహార కోరికలను తగ్గిస్తుంది. ఇవన్నీ కేలరీల సంఖ్యను తగ్గించి, బరువు తగ్గడంలో సహాయపడతాయి. 2. బ్లాక్ రైస్ (నల్ల బియ్యం): ఈ రకం బియ్యంలో యాంటీఆక్సిడెంట్లు, ముఖ్యంగా ఆంథోసైనిన్స్ పుష్కలంగా ఉంటాయి. నల్ల బియ్యంలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఫైబర్, ప్రొటీన్ కూడా అధికంగా ఉంటాయి. ఇవి త్వరగా కడుపు నిండిన భావనను కలిగిస్తాయి. ఇది కొవ్వు నిల్వను తగ్గించి, జీవక్రియ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. 3. రెడ్ రైస్ (ఎర్ర బియ్యం): ఇది ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే మరొక సంపూర్ణ ధాన్యం. ఇది కొద్దిగా గింజల రుచిని కలిగి ఉంటుంది. నెమ్మదిగా జీర్ణమవుతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరించడంలో సహాయపడుతుంది. ఎర్ర బియ్యం తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్‌ను కలిగి ఉంటుంది. 4. బాస్మతి రైస్ (ముఖ్యంగా బ్రౌన్ బాస్మతి): బ్రౌన్ బాస్మతి రైస్ తక్కువ నుండి మధ్యస్థ గ్లైసెమిక్ ఇండెక్స్‌ను కలిగి ఉంటుంది. ఇది నెమ్మదిగా జీర్ణమవుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరగడానికి కారణమవుతుంది. ఇది ఆకలిని, ఆకస్మిక ఆకలి బాధలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ రకం బియ్యం సుగంధభరితమైనది, రుచికరమైనది. 5. వైల్డ్ రైస్: దీనికి 'రైస్' అని పేరు ఉన్నప్పటికీ, ఇది వాస్తవానికి ఒక రకమైన గడ్డి విత్తనం. ఇందులో తెల్ల బియ్యం కంటే తక్కువ కేలరీలు, ఎక్కువ ప్రొటీన్ ఉంటాయి. ఇది బరువు తగ్గడానికి, బరువు నియంత్రణకు మంచి ఎంపిక. అధిక ఫైబర్ కడుపు నిండిన అనుభూతిని ఇస్తుంది. జీర్ణవ్యవస్థకు మద్దతు ఇస్తుంది. ఈ రకాల బియ్యాన్ని మీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా బరువు తగ్గడంలో మీరు మంచి ఫలితాలు పొందవచ్చు.

# సాక్స్ లేకుండా బూట్లు ధరించే అలవాటు మీకూ ఉందా?

కొంత మంది సాక్స్ లేకుండా బూట్లు ధరిస్తుంటారు. ఈ అలవాటు యువతలో చాలా ఎక్కువగా కనిపిస్తుంది. కాళ్లు దురదగా అనిపించడం వల్ల.. వీళ్లు ప్రతిరోజూ సాక్స్ ధరించరు. సాక్స్ లేకుండానే బూట్లు వేసుకుని చక్కా తిరిగేస్తుంటారు. పైగా ధరించే సాక్స్ నుండి వాసన వస్తే? నేటి కాలంలో ఫ్యాషన్ మీనింగ్ పూర్తిగా మారిపోయింది. రకరకాల చాలా మంది రకరకాల ట్రెండ్స్ ఫాలో అవుతుంటారు. అయితే కొంత మంది సాక్స్ లేకుండా బూట్లు ధరిస్తుంటారు. ఈ అలవాటు యువతలో చాలా ఎక్కువగా కనిపిస్తుంది. కాళ్లు దురదగా అనిపించడం వల్ల.. వీళ్లు ప్రతిరోజూ సాక్స్ ధరించరు. సాక్స్ లేకుండానే బూట్లు వేసుకుని చక్కా తిరిగేస్తుంటారు. పైగా ధరించే సాక్స్ నుండి వాసన వస్తే? అనే కారణంతో కూడా చాలా మంది సాక్‌కి దూరంగా ఉంటారు. అయితే ఇలా సాక్స్ ధరించకుండా నేరుగా బూట్లు ధరిస్తే ఏమి జరుగుతుందో తెలుసా? ఆరోగ్య నిపుణుల ప్రకారం.. ఈ అలవాటు చాలా సమస్యలను కలిగిస్తుందని చెబుతున్నారు. ఈ అలవాటు కాళ్లకు హాని కలిగించడమే కాకుండా అనేక సమస్యలను కూడా ఆహ్వానిస్తుంది. సాక్స్ లేకుండా బూట్లు ధరించడం వల్ల పాదాల ఆరోగ్యం దెబ్బతింటుంది. ఇది శరీర రక్త ప్రసరణపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. నిజానికి సాక్స్ లేకుండా బూట్లు ధరించడం వల్ల మీ పాదాల భాగాలపై ఎక్కువ ఒత్తిడి ఏర్పడుతుంది. ఇది రక్త ప్రసరణను కూడా ప్రభావితం చేస్తుంది. సాక్స్ లేకుండా బూట్లు ధరించడం వల్ల పాదాలలో అలెర్జీ సమస్యలు వస్తాయి. కొంతమందికి చాలా సున్నితమైన చర్మం ఉంటుంది. కాబట్టి సాక్స్ లేకుండా బూట్లు ధరించడం వల్ల పాదాలలో అలెర్జీ సమస్యలు వస్తాయి. ఆరోగ్య నివేదికల ప్రకారం.. సగటున ఒక వ్యక్తి పాదాలు ప్రతిరోజూ 300 మి.లీ. చెమటను ఉత్పత్తి చేస్తాయి. కాబట్టి సాక్స్ లేకుండా బూట్లు ధరిస్తే, ఈ చెమట తేమను పెంచుతుంది. ఇది అనేక రకాల బాక్టీరియల్ లేదా ఫంగల్ ఇన్ఫెక్షన్లకు దారితీస్తుంది. సాక్స్ లేకుండా బూట్లు ధరించడం వల్ల పాదాలపై చెమట పేరుకుపోతుంది. దీనివల్ల బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. పాదాలు దుర్వాసన వస్తాయి. సాక్స్ సరిగ్గా ధరించకపోతే, పాదాలు మురికిగా మారి బ్యాక్టీరియాకు ఆశ్రయంగా మారుతాయి. దీనివల్ల పాదాలపై దురద, బొబ్బలు కూడా వస్తాయి.



# కళ్ల ఆరోగ్యం మంచిగా ఉండాలంటే..!

ప్రస్తుత రోజుల్లో చిన్న పిల్లల నుంచి పెద్దవారి వరకు ఎంతో మందికి చూపు సమస్యలు వస్తున్నాయి. గతంలో పెద్దలకు మాత్రమే చదివేటప్పుడు లేదా దూరాన్ని చూడటంలో ఇబ్బంది ఉండేది. కానీ ఇప్పుడు స్కూల్ విద్యార్థులు కూడా కళ్ళద్దాలు పెట్టుకోవాల్సిన పరిస్థితి. 2 నుంచి 3 సంవత్సరాల పిల్లలు కూడా మొబైల్ స్క్రీన్ ను ఎక్కువగా చూడటం వల్ల చూపు బలహీనపడుతోంది. ఈ సమస్యకు ముఖ్య కారణం.. చిన్న వయసులోనే పిల్లలు మొబైల్స్, టాబ్లెట్ల వంటి గ్యాడ్జెట్లకు అలవాటు పడటం. ఎక్కువ స్క్రీన్ టైమ్ వల్ల కంటి నరాలు దెబ్బతిని మానసిక సామర్థ్యం కూడా తగ్గుతుంది. దీని వల్ల చూపు బలహీనపడుతుంది. అంతేకాదు మెడ వెనక భాగంలో నొప్పి కూడా వచ్చే అవకాశం ఉంది. ఇలాంటి సమస్యలను తగ్గించుకోవడానికి సంప్రదాయ పద్ధతిలో నూనెతో తలస్నానం చాలా బాగా పనిచేస్తుంది. ముఖ్యంగా సిద్ధ వైద్యంలో తప్పలం అనే ఒక విధానం ఉంది. ఇందులో కొన్ని ఆయుర్వేద మూలికల పొడులను పాలలో కలిపి తలపై రాయడం జరుగుతుంది. ఆ తర్వాత రోజు తలకు నూనె రాసి స్నానం చేస్తే కళ్ళకు మంచిదని చెబుతారు. వీటి పొడిని తీసుకుని పచ్చిపాలలో కలిపి తలపై రాయాలి. తలపై తట్టి తట్టి రాసే ఈ పద్ధతినే తప్పలం అంటారు. ఇది నెమ్మదిగా చూపు మెరుగుపడటానికి సహాయపడుతుంది. కీజ్హనెల్లి తైలం, నోచ్చి తైలం), అరుగన్ తైలం వంటి నూనెలను వాడటం కూడా మంచిదే. ఇవి కళ్ళకు శక్తినిచ్చే నూనెలుగా గుర్తించబడినవి. ముఖ్యంగా చెప్పాలంటే.. వైట్ కరిసలంకన్ని అనే మూలిక చూపు మెరుగుదల కోసం చాలా ఉపయోగపడుతుంది. ఇది శరీరంలో అనేక రకాల సమస్యలకు నివారణగా పని చేస్తుంది. ఈ వైట్ కరిసలంకన్ని పొడి, వాము పొడి, పెరుకాయ పొడిని తీసుకుని, దానిమ్మ రసంతో కలిపి రోజూ ఒక స్పూన్ తీసుకుంటే కళ్ళ చూపు మెరుగుపడుతుంది అని చెబుతారు. ఈ మిశ్రమం కళ్ళ నరాల శక్తిని పెంచి మెదడు పనితీరును కూడా బలపరుస్తుంది. చిన్న వయసులోనే పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో కళ్ళద్దాలు లేకుండా జీవించవచ్చు. మొబైల్ వాడకాన్ని తగ్గించడం, సిద్ధ వైద్య పద్ధతుల్లో తలస్నానం వంటివి పాటించడం ద్వారా చూపు బలహీనత సమస్యను తగ్గించుకోవచ్చు.



# బెల్ట్ చాలా టైట్‌గా పెట్టుకునే వారికి అలెర్ట్..!



పురుషులు టైట్ బెల్టులు ఎందుకు ధరించకూడదు..? దీనికి నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసా..? ఎక్కువ కాలం టైట్ బెల్టులు వేసుకోవడం వల్ల అసౌకర్యంగా ఉండటమే కాకుండా.. పొట్టపై నిరంతరం ఒత్తిడి పడి ఆరోగ్య సమస్యలు వస్తాయి. అంతేకాదు ఫర్టిలిటీ (సంతానోత్పత్తి) పైనా ఇది చెడు ప్రభావం చూపుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. టైట్ బెల్టులు ధరించడం వల్ల వృషణాల ఉష్ణోగ్రత పెరుగుతుంది. వృషణాలు శరీరంలోని ఇతర భాగాల కంటే చల్లగా ఉండటం చాలా అవసరం. ఎందుకంటే శుక్రకణాల ఉత్పత్తి సరిగ్గా జరగడానికి ఇది కీలకం. పొట్టపై టైట్ బెల్టు ఉండటం వల్ల ఆ ప్రాంతంలో వేడి ఎక్కువై వృషణాల పనితీరును బాగా ప్రభావితం చేస్తుంది. దీని వల్ల శుక్రకణాల నాణ్యత తగ్గి సంతానం కలగడానికి ఇబ్బందులు తలెత్తవచ్చు. ఇంకో ముఖ్య విషయం ఏంటంటే.. టైట్ బెల్టులు మధ్య వైపు భాగానికి రక్తప్రవాహాన్ని అడ్డుకుంటాయి. రక్త ప్రవాహం తక్కువగా ఉండటం వల్ల వృషణాలు ఇతర సంతానోత్పత్తి అవయవాల పనితీరు దెబ్బతింటుంది. ఫలితంగా శుక్రకణాల ఉత్పత్తి తగ్గుతుంది. అలాగే పొట్ట కింది భాగం జనన భాగాల్లో (%స్త్ర వఅఙ్శ్రీ ఙతీవఙం%) ఎక్కువ కాలం ఒత్తిడి వల్ల వాపు, వెరికోసెల్ (వృషణాల్లోని రక్త నాళాల వాపు) లాంటి సమస్యలు రావచ్చు. ఇవి చివరికి పురుషుల సంతానోత్పత్తిని తగ్గిస్తాయని పరిశోధనలు చెబుతున్నాయి. టైట్ బెల్టులు ధరించడం వల్ల అరుగుదలకు సంబంధించిన సమస్యలు కూడా వస్తాయి. ఈ ఒత్తిడి వల్ల అజీర్ణం, యాసిడ్ రిఫ్లక్స్ లాంటి అనారోగ్య పరిస్థితులు ఏర్పడవచ్చు. ఇవి చాలా అసౌకర్యంగా ఉంటాయి.తరచుగా ఎక్కువసేపు టైట్ బెల్టులు ధరించడం మగవారిలో అనేక రకాల ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. టైట్ బెల్టు పొట్ట చుట్టూ నిరంతరం ఒత్తిడి కలిగించడం వల్ల రక్త ప్రవాహం తగ్గి జనన అవయవాల సాధారణ పనితీరు దెబ్బతింటుంది. ఈ ఒత్తిడి కారణంగా అజీర్ణం సమస్యలు కూడా రావొచ్చు. ఈ సమస్యలు లేకుండా ఆరోగ్యంగా ఉండాలంటే సౌకర్యవంతమైన తగిన సైజు కలిగిన బెల్టులు ధరించడం మంచిది. ఇలా చేయడం వల్ల శరీరంలోని గాలి ప్రవాహం మెరుగుపడి, అధిక ఉష్ణోగ్రత రావడం తగ్గుతుంది. ఎక్కువ సమయం కూర్చున్నప్పుడు కొన్నిసార్లు విరామాలు తీసుకుని నడుము భాగంలో రక్త ప్రవాహం మెరుగుపరచుకోవాలి. బెల్టు లేకుండా సౌకర్యవంతంగా ఉండే దుస్తులను ఎంచుకోవడం ఉత్తమం. పురుషుల సంతానోత్పత్తి, మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే.. మంచి ఆహారం తీసుకోవడం, ప్రతిరోజూ వ్యాయామం చేయడం, అలాగే పొగతాగడం, మద్యం సేవించడం వంటి చెడు అలవాట్లను మానుకోవడం చాలా ముఖ్యం.

# ఈ 3 మీ డైట్‌లో ఉంటే దీర్ఘాయుష్షు ఖాయం



మీరు టీ, బెర్రీలు, డార్క్ చాక్లెట్, యాపిల్స్ ఇష్టపడతారా? అయితే మీకో శుభవార్త! ఈ ఆహారాలను తరచుగా తీసుకోవడం వల్ల అనేక తీవ్రమైన ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. తాజాగా జరిగిన ఓ అధ్యయనం ఈ విషయాన్ని వెల్లడిరచింది. ముఖ్యంగా, కేవలం ఎక్కువ మొత్తంలో తీసుకోవడం కంటే, రకరకాల ఫ్లేవనాయిడ్లు ఉండే ఆహారాలను తినడం వల్ల మరింత ప్రయోజనం ఉంటుందని ఈ అధ్యయనం తేల్చింది. టీ, బెర్రీలు, డార్క్ చాక్లెట్, యాపిల్స్ వంటి ఫ్లేవనాయిడ్లు పుష్కలంగా ఉన్న వివిధ రకాల ఆహారాలను తినేవారు దీర్ఘకాలం జీవించవచ్చు. అంతేకాకుండా, తీవ్రమైన ఆరోగ్య సమస్యల ప్రమాదం కూడా తగ్గుతుందని కొత్త పరిశోధనలు వెల్లడిరచాయి. యూనివర్సిటాట్ వైన్, క్వీన్స్ యూనివర్సిటీ బెల్ఫాస్ట్, ఎడిత్ కోవాన్ యూనివర్సిటీ పెర్త్ (ఈసీయూ), మెడికల్ యూనివర్సిటీ ఆఫ్ వియన్నా పరిశోధకుల బృందం ఈ అధ్యయనాన్ని నిర్వహించింది. 'నేచర్ ఫుడ్'లో ప్రచురించిన ఈ అధ్యయనం, 40 నుండి 70 సంవత్సరాల వయస్సు గల 120,000 మందికి పైగా వ్యక్తులను పదేళ్లకు పైగా పరిశీలించింది. ఒకే రకమైన ఫ్లేవనాయిడ్లను అధిక మొత్తంలో తీసుకోవడం కంటే, వివిధ రకాల ఫ్లేవనాయిడ్లను తీసుకోవడం ద్వారా ఎక్కువ ప్ర యో జ నా లు ఉంటాయని నిరూపించిన మొట్టమొదటి అధ్యయనం ఇది. రోజుకు సుమారు 500 మి.గ్రా ఫ్లేవనాయిడ్లు తీసుకోవడం వల్ల అన్ని కారణాల వల్ల మరణించే ప్రమాదం 16 శాతం తగ్గుతుంది. గుండె జబ్బులు, టైప్ 2 డయాబెటిస్, శ్వాసకోశ వ్యాధుల ప్రమాదం కూడా సుమారు 10 శాతం తగ్గుతుంది. ఇది దాదాపు రెండు కప్పుల టీలో ఉండే ఫ్లేవనాయిడ్ల మొత్తానికి సమానం అని డాక్టర్ పార్మెంటర్ తెలిపారు. అయితే, మొత్తం ఫ్లేవనాయిడ్ల మోతాదు ఒకే విధంగా ఉన్నప్పటికీ, వివిధ రకాల ఫ్లేవనాయిడ్లను ఎక్కువగా తీసుకున్న వారికి ఈ వ్యాధుల ప్రమాదం మరింత తక్కువగా ఉందని డాక్టర్ పార్మెంటర్ గుర్తించారు. ఉదాహరణకు, వివిధ ఫ్లేవనాయిడ్లు వివిధ ఆహారాల నుండి లభిస్తాయి. కాబట్టి కేవలం టీ తాగడం కంటే, ఫ్లేవనాయిడ్లు అధికంగా ఉండే వివిధ రకాల ఆహారాలను తీసుకోవడం మంచిది. టైప్ 2 డయాబెటిస్‌కు చెక్..క్వీన్స్ యూనివర్సిటీలోని కోసెంటర్ ఫర్ సస్టైనబుల్ ఫుడ్ సిస్టమ్స్ అండ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ ఫుడ్ సెక్యూరిటీ నుండి అధ్యయన సహనాయకురాలు ప్రొఫెసర్ ఏడిన్ కాసిడీ మాట్లాడుతూ, "అధిక మొత్తంలో ఆహార ఫ్లేవనాయిడ్లు, అనేక ఆహారాలు, పానీయాలలో సహజంగా ఉండే శక్తివంతమైన బయోయాక్టివ్‌లు, గుండె జబ్బులు, టైప్ 2 డయాబెటిస్, పార్కిన్సన్స్ వంటి నాడీ సంబంధిత పరిస్థితుల ప్రమాదాన్ని తగ్గిస్తాయని కొంతకాలంగా తెలుసు." అని అన్నారు. లాబ్ డేటా, క్లినికల్ అధ్యయనాల నుండి వివిధ ఫ్లేవనాయిడ్లు వివిధ మార్గాలలో పని చేస్తాయి. కొన్ని రక్తపోటును మెరుగుపరుస్తాయి, మరికొన్ని కొలెస్ట్రాల్ స్థాయిలతో సహాయపడతాయి. వాపును తగ్గిస్తాయి. ఈ అధ్యయనం ముఖ్యమైనది. ఎందుకంటే అధిక పరిమాణంలో, విస్తృత వైవిధ్యాన్ని తీసుకుంటే ఒకే మూలం నుండి కాకుండా అనారోగ్యాన్ని గణనీయంగా తగ్గించే సామర్థ్యం ఉందని ఫలితాలు సూచిస్తున్నాయి

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# ఇంగ్లండ్‌తో సిరీస్‌కు ముందు శివాలెత్తిన టీమిండియా బ్యాటర్

ఐపీఎల్‌లో సంచలనం సృష్టించిన ఈ యంగ్ క్రికెటర్ తాజాగా జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌లో శివాలెత్తాడు. ప్రత్యర్థి బౌలర్లను చీల్చి చెండాడుతూ 90 బంతుల్లో ఏకంగా 190 పరుగులు చేశాడు. తద్వరా కఠినమైన గ్లాండ్ పర్యటనకు ముందు భారత జట్టులో ఎనలేని ఉత్సాహాన్ని తీసుకొచ్చాడు. 14 ఏళ్ల ఎడమచేతి వాటం బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ మరోసారి చెలరేగాడు. ఇంగ్లాండ్‌కు బయలుదేరే ముందు చీజAలో జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగాడు. క్రీజులో ఉన్న ఆద్యంతం 200 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసిన వైభవ్ కేవలం 90 బంతుల్లో 190 పరుగులు చేశాడు. వైభవ్ ఎన్ని సిక్సర్లు బాదాడో ఖచ్చితంగా తెలియదు కానీ క్రీజులో ఉన్నంత సేపు ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించాడు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. ఐపీఎల్ 2025లో రాజస్థాన్ రాయల్స్ జట్టులో భాగమైన వైభవ్ సూర్యవంశీ కేవలం 7 మ్యాచ్‌లు ఆడి 206 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో 250కి పైగా పరుగులు చేశాడు. అదే సమయంలో, ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. కేవలం 35 బంతుల్లోనే సెంచరీ చేసిన వైభవ్ సూర్యవంశీ, క్రిస్ గేల్ తర్వాత ఐపీఎల్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన రెండవ బ్యాటర్ గా రికార్డు సృష్టించాడు. ఐపీఎల్‌లో అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్న వైభవ్ ఇంగ్లాండ్‌లో పర్యటించే అండర్-19 జట్టులో చోటు సంపాదించుకున్నాడు. ఈ క్రమంలోనే ఇంగ్లాండ్‌కు బయలుదేరే ముందు, బెంగళూరులో జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌లో వైభవ్ మరోసారి అభిమానులను అలరించాడు. ఇంగ్లాండ్ పర్యటనలో, భారత అండర్-19 జట్టు ఇంగ్లాండ్ అండర్-19 జట్టుతో 50 ఓవర్ల ప్రాక్టీస్ మ్యాచ్ ఆడుతుంది, ఆ తర్వాత 5 మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడుతుంది. దీని తర్వాత, 2 మల్టీ-డే మ్యాచ్‌లు కూడా ఆడతారు.

# రోహిత్ శర్మ ఎఫెక్ట్.. ఈ డేంజరస్ ప్లేయర్‌కి నో ఛాన్స్..



భారత జట్టు ప్రస్తుతం మార్పు దశలో ఉంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ పదవీ విరమణ తర్వాత, జట్టు యాజమాన్యం కొత్త ప్రయోగాలు చేయడంలో నిమగ్నమై ఉంది. ఈ ఎపిసోడ్‌లో, యువ బ్యాట్స్‌మన్ శుభ్‌మాన్ గిల్‌కు టెస్ట్ జట్టు నాయకత్వం అప్పగించిన సంగతి తెలిసిందే. టీ20 ఇంటర్నేషనల్, టెస్ట్‌లకు వీడ్కోలు పలికిన తర్వాత, భారత బ్యాట్స్ మాన్ రోహిత్ శర్మ దృష్టి ఇప్పుడు వన్డే క్రికెట్ పైనే ఉంది. యువ ఆటగాళ్లు తమ ప్రతిభను నిరూపించుకోవడానికి అవకాశం ఇవ్వడానికి అతను ఈ రెండు ఫార్మాట్ల నుంచి రిటైర్ కావాలని నిర్ణయించుకున్నాడు. ఇటువంటి పరిస్థితిలో రోహిత్ శర్మ దృష్టి 50 ఓవర్ల క్రికెట్‌లో సంచలనం సృష్టించడంపై ఉంటుంది. అయితే, రోహిత్ శర్మ కారణంగా, భారత జట్టులో భయంకరమైన ఆటగాడికి సమస్యలు పెరిగాయి. భారత జట్టు ప్రస్తుతం మార్పు దశలో ఉంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ పదవీ విరమణ తర్వాత, జట్టు యాజమాన్యం కొత్త ప్రయోగాలు చేయడంలో నిమగ్నమై ఉంది. ఈ ఎపిసోడ్‌లో, యువ బ్యాట్స్‌మన్ శుభ్‌మాన్ గిల్‌కు టెస్ట్ జట్టు నాయకత్వం అప్పగించిన సంగతి తెలిసిందే. టీ20 కెప్టెన్సీ బాధ్యత సూర్యకుమార్ యాదవ్ భుజాలపై ఉంది. అదే సమయంలో, ఇప్పుడు రోహిత్ శర్మ వన్డే క్రికెట్‌లో కెప్టెన్‌గా కొనసాగుతారని వార్తలు వస్తున్నాయి. అయితే, దీని కారణంగా యువ బ్యాట్స్‌మన్ భారీ నష్టాలను చవిచూడాల్సి రావచ్చు. రోహిత్ శర్మ సమక్షంలో భారత యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ వన్డే జట్టులో స్థానం సంపాదించడం చాలా కష్టంగా మారింది. ఈ ఫార్మాట్‌లో హిట్‌మన్ ఓపెనింగ్ భాగస్వామి శుభ్‌మన్ గిల్. దీని కారణంగా, యశస్వి జైస్వాల్ ఇప్పటివరకు వన్డే క్రికెట్‌లో తన ప్రతిభను నిరూపించుకోలేకపోయాడు. అతను ఇప్పటివరకు ఒకే ఒక వన్డే మ్యాచ్ ఆడాడు. అందులో అతను 15 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఇప్పుడు రోహిత్ శర్మ మరికొంత కాలం 50 ఓవర్ల క్రికెట్ ఆడటం కొనసాగిస్తే, అతను తన వంతు కోసం చాలా కాలం వేచి ఉండాల్సి రావొచ్చు. టీం ఇండియా తరపున యశస్వి జైస్వాల్ ప్రదర్శన అద్భుతంగా ఉంది. అతను భారతదేశం తరపున 19 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో అతను 52.88 సగటుతో 1798 పరుగులు చేశాడు. ఈ ఫార్మాట్‌లో అతని పేరుతో నాలుగు సెంచరీలు, పది హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇందులో అతని అత్యుత్తమ స్కోరు 214 పరుగులు. మరోవైపు టీ20 గురించి మాట్లాడుకుంటే, అతను 23 మ్యాచ్‌ల్లో 723 పరుగులు చేశాడు. ఇటువంటి పరిస్థితిలో, యశస్వి జైస్వాల్ వన్డే క్రికెట్‌లో తన సామర్థ్యాన్ని నిరూపించుకునే అవకాశం లభిస్తే, అందులోనూ సత్తా చాటేందుకు సిద్ధంగా ఉన్నాడు.

# బుమ్రా సరసన స్పెషల్ ప్లేస్

ఉస్మాన్ ఖవాజా తన కెరీర్‌లో ఎన్నో అద్భుత ఇన్నింగ్‌స్‌లు ఆడినప్పటికీ, ఈ ఔజ ఫైనల్ డకౌట్ మాత్రం అతని రికార్డులలో ఒక చెత్త అధ్యాయంగా మిగిలిపోనుంది. ఈ పేలవ ప్రదర్శన అతనిపై ఎంత ప్రభావం చూపుతుందో, రాబోయే ఇన్నింగ్‌స్‌లలో అతను ఎలా పుంజుకుంటాడో వేచి చూడాలి. క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (ఔజ) 2025 ఫైనల్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా ఒక చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న ఈ ప్రతిష్టాత్మక ఫైనల్‌లో, ఖవాజా 20 బంతులు ఎదుర్కొని ఒక్క పరుగు కూడా చేయకుండానే డకౌట్‌గా వెనుతిరగడం అతని కెరీర్‌లోనే ఒక దురదృష్టకర ఘట్టంగా నిలిచింది. లార్డ్స్ వేదికగా జరుగుతున్న ఈ కీలక మ్యాచ్‌లో టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బావుమా బౌలింగ్ ఎంచుకున్నాడు. వాతావరణ పరిస్థితులు, పిచ్ స్వభావం పేసర్లకు అనుకూలంగా ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. దక్షిణాఫ్రికా పేసర్లు కగిసో రబాడా, మార్కో జాన్సెన్ ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్‌లను ఉక్కిరిబిక్కిరి చేశారు. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ ప్రారంభించిన ఉస్మాన్ ఖవాజాకు కగిసో రబాడా బౌలింగ్‌లో తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. 7వ ఓవర్‌లోని మూడో బంతిని ఎదుర్కొన్న ఖవాజా, రబాడా స్వింగ్ బంతిని సరిగ్గా అంచనా వేయలేకపోయాడు. బంతి బ్యాట్ అంచుకు తాకి స్లిప్‌లో ఉన్న డేవిడ్ బెడింగ్హామ్‌కు సులువుగా క్యాచ్‌గా మారింది. 20 బంతులు ఎదుర్కొని డకౌట్‌గా వెనుదిరగడంతో, డబ్ల్యూటీసీ ఫైనల్‌లో ఒక ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్ ఆడిన అత్యధిక బంతుల్లో డకౌటైన వారిలో ఖవాజా ఉమ్మడిగా మూడో స్థానంలో నిలిచాడు. ఇది నిజంగా అతనికి, జట్టుకు ఒక ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసే అంశంగా మారింది. గతంలో, 2023 ఔజ ఫైనల్‌లో కూడా ఖవాజా డకౌట్ అయిన విషయం తెలిసిందే. దీంతో అతను ఐసీసీ టోర్నమెంట్ ఫైనల్‌లలో అత్యధిక సార్లు డకౌటైన ఆటగాళ్ల జాబితాలో జస్ప్రీత్ బుమ్రా, తిలకరత్నే దిల్షాన్, బ్రెండన్ మెకల్లమ్ వంటి ఆటగాళ్ల సరసన నిలిచాడు. వీరంతా ఐసీసీ ఈవెంట్ ఫైనల్స్‌లో రెండు సార్లు డకౌట్ అయ్యారు.ఖవాజా పేలవమైన ప్రదర్శన ఆస్ట్రేలియాకు తొలి ఇన్నింగ్స్‌లో పెద్ద దెబ్బ తగిలింది. ముఖ్యంగా లార్డ్స్ లాంటి చారిత్రాత్మక మైదానంలో, డబ్ల్యూటీసీ ఫైనల్ వంటి కీలక మ్యాచ్‌లో ఒక ఓపెనర్ డకౌట్ అవ్వడం జట్టుపై తీవ్ర ప్రభావం చూపింది. ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్‌లు దక్షిణాఫ్రికా పేసర్ల దాడికి తడబడటంతో తొలి సెషన్‌లోనే కీలక వికెట్లను కోల్పోయి కష్టాల్లో పడిరది. ఉస్మాన్ ఖవాజా తన కెరీర్‌లో ఎన్నో అద్భుత ఇన్నింగ్‌స్‌లు ఆడినప్పటికీ, ఈ ఔజ ఫైనల్ డకౌట్ మాత్రం అతని రికార్డులలో ఒక చెత్త అధ్యాయంగా మిగిలిపోనుంది. ఈ పేలవ ప్రదర్శన అతనిపై ఎంత ప్రభావం చూపుతుందో, రాబోయే ఇన్నింగ్‌స్‌లలో అతను ఎలా పుంజుకుంటాడో వేచి చూడాలి.





# ఇంగ్లండ్ క్లీన్ స్వీప్


వెస్టిండీస్‌తో జరిగిన మూడో, చివరి టి20లో ఆతిథ్య ఇంగ్లండ్ 37 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో ఇంగ్లండ్ సిరీస్‌ను 30తో క్లీన్‌స్వీప్ చేసింది. ఇంతకుముందు వన్డే సిరీస్‌లోనూ ఇంగ్లండ్ వైట్‌వాష్ చేసిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 248 పరుగుల భారీ స్కోరును సాధించింది. ఓపెనర్లు జేమీ స్మిత్, బెన్ డకెట్‌లు జట్టుకు విధ్వంసక ఆరంభాన్ని అందించారు. చెలరేగి ఆడిన స్మిత్ 26 బంతుల్లోనే ఐదు సిక్సర్లు, 4 ఫోర్లతో 60 పరుగులు చేశాడు. ఇక డకెట్ 46 బంతుల్లో 10 బౌండరీలు, రెండు సిక్స్‌లతో 84 పరుగులు సాధించాడు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 8.5 ఓవర్లలోనే 120 పరుగులు జోడిరచారు. కెప్టెన్ హ్యారీ బ్రూక్ 22 బంతుల్లో 35 (నాటౌట్), జాకబ్ 36 (నాటౌట్), జోస్ బట్లర్ 10 బంతుల్లో 22 పరుగులు మెరుపులు మెరిపించడంతో ఇంగ్లండ్ భారీ లక్ష్యాన్ని ప్రత్యర్థి ముందు ఉంచింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 211 పరుగులు చేసి గట్టి పోటీ ఇచ్చింది. కెప్టెన్సీ ఇన్నింగ్స ఆడిన షాయ్ హోప్ వేగంగా 45 పరుగులు చేశాడు. హెట్‌మెయిర్ 8 బంతుల్లోనే 26 పరుగులు సాధించాడు. ఇకద చెలరేగి ఆడిన రొమన్ పొవెల్ 45 బంతుల్లోనే 4 సిక్సర్లు, 9 ఫోర్లతో 79 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. హోల్డర్ (25) పరుగులు సాధించాడు. మిగతావారు విఫలం కావడంతో విండీస్‌కు ఓటమి తప్పలేదు.



# సురేందర్ రెడ్డికి 'ఎస్' చెప్పిన పవన్ ?

ఏపీ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఇప్పుడు నిర్మాణంలో ఉన్న సినిమాల తర్వాత కొత్తవి చేసే అవకాశం ఉండకపోవచ్చని సినీ రాజకీయ వర్గాల్లో జోరుగా వినిపిస్తోంది. హరిహర వీరమల్లు పార్ట్ 1, ఓజి, ఉస్తాద్ భగత్ సింగ్ ప్రస్తుతం రిలీజ్ కు కాబోతున్నవి. ఇవి కాకుండా వీరమల్లు పార్ట్ 2 తెరకెక్కాల్సి ఉంది. మరి తర్వాత జనసేన కోసం పూర్తిగా ఇండస్ట్రీకి గుడ్ బై చెబుతారా అనేది అభిమానుల మెదడును తొలుస్తున్న ప్రశ్న. అయితే కొంచెం ఫ్లాష్ బ్యాక్ కు వెళ్తే రామ్ తాళ్లూరి నిర్మాణంలో సురేందర్ రెడ్డి దర్శకుడిగా పవన్ ఒక స్క్రిప్ట్ కి మూడేళ్ళ క్రితమే ఎస్ చెప్పారు. తర్వాత ఆఫీస్ తీసి పూజా కార్యక్రమాల ఫొటోలు కూడా పెట్టారు. తర్వాత జరిగిన పరిణామాల దృష్ట్యా ఇది మెల్లగా సైడ్ లైన్ అయిపోయింది. పవన్ కళ్యాణ్ ఎన్నికల్లో గెలవడం, తర్వాత ఉపముఖ్యమంత్రిగా పాలనలో బిజీ కావడం లాంటి సంఘటనలు దీన్ని మర్చిపోయేలా చేశాయి. తర్వాత క్యాన్సిల్ అయ్యిందనే ప్రచారం కూడా జరిగింది. తాజా అప్డేట్ ఏంటంటే ఇటీవలే సురేందర్ రెడ్డి పవన్ కళ్యాణ్ ని కలిశాడట. స్క్రిప్ట్ సిద్ధంగా ఉన్న విషయాన్ని వివరించి ప్రాజెక్టుని ముందుకు తీసుకెళ్లే సాధ్యాసాధ్యాలు చర్చించినట్టు చెబుతున్నారు. అధికారికంగా ప్రకటన రాలేదు కానీ అంతర్గత వర్గాలు చెబుతున్న ప్రకారం భేటీ జరిగింది. నిజమైతే మాత్రం సురేందర్ రెడ్డి జాక్ పాట్ కొట్టినట్టే. అయితే ఏజెంట్ ఇచ్చిన దర్శకుడిగా సురేందర్ రెడ్డి మీద కొంత ప్రతికూలత ఉన్నప్పటికీ ఒకప్పుడు కిక్, రేస్ గుర్రం, అతనొక్కడే లాంటి బ్లాక్ బస్టర్స్ ఇచ్చిన డైరెక్టర్ గా తనని మరీ తక్కువంచనా వేయలేం.

# మంగ్లీ ఫస్ట్ రియాక్షన్ ఇదే!



టాలీవుడ్ లో ప్రముఖ గాయని మంగ్లీ పుట్టిన రోజు సందర్భంగా ఇచ్చిన పార్టీలో మద్యం, గంజాయి సేవించారని ఆరోపణలు రావడం కలకలం రేపిన సంగతి తెలిసిందే. చేవెళ్లలోని ఓ రిసార్ట్ లో మంగ్లీ, తన మిత్రులు పార్టీ చేసుకుంటున్న సమయంలో లిక్కర్, గంజాయి సేవించినట్లు పోలీసులు గుర్తించారు. అయితే, పోలీసులు రిసార్ట్ లో రైడ్ చేస్తున్న సమయంలో వీడియోలు తీయవద్దంటూ విలేకరులను మంగ్లీ బెదిరించిన వైనం షాకింగ్ గా మారింది. ఈ పార్టీలో పాల్గొన్న 48 మందికి టెస్ట్ చేయగా..9 మంది గంజాయి సేవించినట్లు తేలింది. దీంతో, మంగ్లీ, రిసార్ట్ నిర్వాహకులు, ఈవెంట్ నిర్వాహకులపై కేసు నమోదైంది.ఈ క్రమంలోనే ఈ వ్యవహారంపై మంగ్లీ తొలిసారి స్పందించారు. తన అమ్మా, నాన్న కోరిక మేరకు రిసార్ట్ లో పుట్టిన రోజు వేడుక జరుపుకున్నానని చెప్పారు. అయితే, పార్టీలో విదేశీ మద్యం, డ్రగ్స్ లేవని.. ఆధారాలు లేకుండా అభియోగాలు మోపవద్దని అన్నారు. ఇక, పార్టీ సందర్భంగా సౌండ్ సిస్టం, లిక్కర్ కు పర్మిషన్ తీసుకోవాలని తనకు తెలియదని, ఎవరైనా చెప్పి ఉంటే పర్మిషన్ తీసుకునేదానినని అన్నారు. ఇది తెలియకుండా జరిగిన తప్పని చెప్పారు. "ఒక చిన్న ఇంట్లో పార్టీలాగా చేసుకున్నాం, మా అమ్మానాన్న, వారి ఫ్రెండ్స్, నా ఫ్రెండ్స్, నా క్రూ మెంబర్స్ ఉన్నారు... మా అమ్మానాన్నను పక్కనపెట్టుకొని డ్రగ్స్ వంటివి పార్టీలో ఉంచుతామా చెప్పండి" అని మంగ్లీ అన్నారు. పోలీసులకు కూడా ఆ ఆధారాలు దొరకలేదని, అసలు తాము డ్రగ్స్, ఫారెన్ లిక్కర్ వాడలేదని, కేవలం లోకల్ బ్రాండ్ మద్యం వాడామని చెప్పారు. కొద్ది రోజుల క్రితం గంజాయి, డ్రగ్స్ తీసుకున్న వ్యక్తులు తన పార్టీలో ఉన్నారని, వారికి టెస్ట్ చేస్తే పాజిటివ్ వచ్చిందని పోలీసులు చెప్పారని, ఆ విషయంపై పోలీసులు మరింత విచారణ చేస్తున్నారని అన్నారు.

# నా ఫొటో అలా ఎందుకు వేస్తున్నారు



ప్రముఖ సింగర్ మంగ్లీ పుట్టిన రోజు వేడుకల్లో గంజాయి, అనుమతి లేని విదేశీ మద్యం దొరకడం సంచలనం రేపిన సంగతి తెలిసిందే. హైదరాబాద్ శివార్లలోని ఒక రిసార్ట్‌లో మంగళవారం రాత్రి ఈ వేడుకలు జరగ్గా.. పక్కా సమాచారంతో అక్కడ దాడి చేసిన పోలీసులు గంజాయి, విదేశీ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ పార్టీలో సినీ పరిశ్రమకు చెందిన కొందరు ప్రముఖులు కూడా పాల్గొన్నట్లు వెల్లడైంది. పార్టీకి వచ్చిన వారిలో కొందరు గంజాయి తీసుకున్నట్లు పరీక్షల్లో తేలినట్లు కూడా వార్తలు వచ్చాయి. ఐతే మీడియాలో ఈ వార్త గురించి రిపోర్ట్ చేస్తూ తన పేరు, ఫొటోలను తప్పుగా చూపిస్తున్నారంటూ నటి దివి ఆవేదన వ్యక్తం చేసింది. ఆధారాలు లేకుండా ఇలా తన గురించి నెగెటివ్ న్యూస్ వేస్తే తన కెరీర్‌కు ఎంత ఇబ్బంది అవుతుందో చెబుతూ ఆమె ఒక ఆడియో నోట్ రిలీజ్ చేసింది. ''మీడియా మిత్రులకు ఒక చిన్న విన్నపం. ఇప్పుడు ఫ్రెండ్ బర్త్ డే పార్టీ అని వెళ్తే అక్కడ ఏం జరుగుతుందో.. వాళ్లకు సంబంధించిన తప్పులు అన్నీ తొయ్యడం కరెక్ట్ కాదు కదండీ. మీరు కూడా ఒకసారి చూడండి. అక్కడ మనం కూడా ఏమైనా తప్పులు చేశాం అని ఆధారాలు ఉంటే నా ఫొటో వేస్తే బాగుంటుంది. ఎలాంటి ప్రూఫ్స్ లేకుండా నా ఫొటో వాడి నెగెటివ్ న్యూస్ రాస్తే నా కెరీర్‌కు ఎంత ఇబ్బంది అండీ. ఎంత కష్టపడి ఇక్కడి దాకా వచ్చాను. మీరు కూడా మీ ఫ్రెండ్ బర్త్ డే అంటే వెళ్తారు. అక్కడ ఏమైనా జరిగితే మీది బాధ్యత కాదు కదా. మంగ్లీ కూడా మంచి పేరున్న వ్యక్తి.

# జైలర్ లక్ష్యంగా కూలీ బిజినెస్



సూపర్ స్టార్ రజనీకాంత్ కూలీ విడుదల ఆగస్ట్ 14 కోసం తలైవర్ ఫ్యాన్స్ ఎగ్జైట్ మెంట్ తో ఎదురు చూస్తున్నారు. ఈసారి నాగార్జున, ఉపేంద్ర, అమీర్ ఖాన్ లాంటి ఆకర్షణలు తోడవ్వడంతో అంచనాలు మాములుగా లేవు. అందులోనూ రాజమౌళిలా ఫెయిల్యూరే లేని ట్రాక్ రికార్డు మైంటైన్ చేస్తున్న దర్శకుడు లోకేష్ కనగరాజ్ బ్రాండ్ బలంగా పని చేస్తోంది. తెలుగు హక్కులకు సంబంధించి ఇంకా ఫైనల్ డీల్స్ జరగలేదని సమాచారం. అగ్ర నిర్మాణ సంస్థలు ఎవరికి వారు తమ తమ దారుల్లో ప్రయత్నాలు చేస్తుండటంతో సన్ పిక్చర్స్ ఇంకా నిర్ణయాలు తీసుకోలేదని చెన్నై రిపోర్ట్. ఇక జైలర్ కనెక్షన్ ఏంటో చూద్దాం. రెండేళ్ల క్రితం పెద్దగా అంచనాలు లేకుండా విడుదలైన జైలర్ చాలా తక్కువ రేట్లు అమ్ముడుపోతే తెలుగు వెర్షన్ ఫైనల్ రన్ నలభై కోట్లకు మించి వసూలు చేసి ఔరా అనిపించింది. ఇప్పుడు దాన్ని దృష్టిలో పెట్టుకునే కూలికి 45 కోట్ల దాకా ఆశిస్తున్నట్టు తెలిసింది. మన నిర్మాతలేమో నలభై దాకా వచ్చి ఆగిపోయారట. ఇదే చాలా పెద్ద మొత్తం. కానీ కూలికున్న బజ్ దృష్ట్యా బ్లాక్ బస్టర్ టాక్ వస్తే ఈజీగా వంద కోట్ల గ్రాస్ దాటేస్తుందని అంచనా. అదే జరిగితే బ్రేక్ ఈవెన్ సులభంగా దాటేయడంతో పాటు కనిష్ఠంగా పది కోట్ల లాభాలు చేతికందుతాయి. దీన్ని ఆధారంగా చేసుకునే ఇంత రేట్ చెబుతున్నారని వినికిడి. అన్నపూర్ణ స్టూడియోస్ తరఫున సుప్రియ ప్రయత్నాల్లో ఉంది. కూలిలో నాగార్జున నటించడం ఇక్కడ సాఫ్ట్ కార్నర్ అవ్వొచ్చు. ఇదే నాగ్ రికమండేషన్ తో ఏషియన్ సునీల్ కూడా గట్టిగా ట్రై చేస్తున్నారట. ఇక సితార సంస్థ ముందు నుంచి రేస్ లో ఉంది కానీ రేట్ దగ్గరే తటపటాయింపు ఉందని అంటున్నారు. దిల్ రాజు వైపు నుంచి శిరీష్ ట్రయిల్స్ లో ఉన్నారట.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in